LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM Visit Internet Edition @ www.zaminryot.com "e-mail : editor@zaminryot.com"

జమీన్‌రైతు

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు సంపుటి : 72 సంచిక : 50 7.12.2001 శుక్రవారం 12 పేజీలు వెల : రూ.3.00లు సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి

D.R. UTTHAMA ★★★ HOTEL

డి.ఆర్. ఉత్తమలో
విందుల పసందు

- వెజిటేరియన్ భోజనం Rs. 59/-
- నాన్ వెజిటేరియన్ భోజనం Rs. 74/-
- ప్రతి ఆదివారం నెల్లూరు స్పెషల్ వుడ్‌తో బఫే లంచ్ రూ. 160/- లకే (అన్ని టార్ట్‌లతో కలిపి).

Signature Club Members only avail 20% Discount.

Phones : 317777 - 10 Lines

కదిలిస్తే పేలిపోయే మందుపాతర వలె వుంది తెలుగుదేశం పరిస్థితి

నేతదొరికితే చీలిక చిటికలోపని!

మంత్రివర్గ విస్తరణలో తెలుగు దేశం శిబిరంలో పడిన నిప్పు రాజుకుంటూనే వుంది. చల్లారే సూచనలు కన్పించడం లేదు. ఇటువంటి పరిణామాల పట్ల స్పందన లేనట్లు ప్రవర్తించడం ముఖ్యమంత్రి చంద్రబాబుకు అనవాయితీ. ఇప్పుడు కూడా అదే ధోరణిలో గుంభనంగా వున్నారాయన. ఆయన మౌనం సాధారణంగా అసంతృప్త ఎమ్మెల్యేలకు ఇరకాటంగా వుండేది; ఇప్పుడు మాత్రం వారికది అవకాశంగా ఉపకరిస్తున్నది. తమ నిరసన చంద్రబాబు మీద కాదని, కొత్తగా మంత్రులైన వారు లేదా తమకు మంత్రిత్వాలు రాకుండా చేసిన సీనియర్ నేతల మీదనే తమ ఆగ్రహం అనే కొత్త వాదన లేవనెత్తారు ఎమ్మెల్యేలు. రంగారెడ్డి జిల్లా శాసనసభ్యులతో మొదలైన ఈ వినూత్న నిరసనోద్యమం హోం మంత్రి దేవేంద్రగౌడ్‌కు వ్యతిరేకంగా ముగ్గురు ఎమ్మెల్యేలు - చంద్రశేఖర్, హరీశ్వరరెడ్డి, మహేంద్రరెడ్డి - ఏకమైనారు. ఎవరెవరు ఎంతెంత బుజ్జగించినా విన్పించుకోలేదు. తమ జిల్లా మంత్రిని తాము గుర్తించడం లేదని బహిరంగంగా ప్రకటించారు. ముగ్గురూ కల్సి వికారాబాద్‌లో ఒక సమావేశం పెట్టి, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించడానికి రమ్మని కలెక్టర్‌కు జాబు వ్రాశారు. దానికెట్లా ప్రతిస్పందించాలో పాపం కలెక్టర్‌కు అర్థం కాలేదు. ముఖ్యమంత్రి సలహా అడిగితే - గైర్హాజరు కమ్మని ఆదేశం వచ్చింది. కలెక్టర్ రాకున్నా ఎమ్మెల్యేలు తమ సమరం ఆపలేదు. పైగా వారిని నివారించడానికి చంద్రబాబు దూతగా వచ్చిన మంచికంటి కృష్ణారావును దులపరించి పారేశారు. సిఎం దగ్గరకు తాము రాము పొమ్మన్నారు.

తూర్పు దిక్కున తిరుగుబాటు కిరణాలు

ఈ సంఘటన రాష్ట్రంలోని అందరు ఎమ్మెల్యేలకు మార్గదర్శకత్వం నెరపింది. అన్ని జిల్లాలలోను ఇదే తీరులో నిరసన సంఘటనలు మొదలైనాయి. సాధారణంగా ముఖ్యమంత్రి గీసిన గిరి దాటరని పేరున్న తూర్పుగోదావరి జిల్లాలో సైతం ఏడుగురు ఎమ్మెల్యేలు ఏకం కావడం విశేషం. ఈ జిల్లాలో లోక్‌సభ స్పీకర్ బాలయోగి, ఆర్థికమంత్రి ఎనమల రామకృష్ణుడుల పెత్తనం భరించరానిదిగా వుందని; ఎమ్మెల్సీ ముద్రగడ పద్మనాభం తెరవెనుక నుంచి వీరిద్దరినీ ఆడిస్తున్నారని ఎమ్మెల్యేల ఆరోపణ. జ్యోతుల నెహ్రూకు మంత్రిత్వం ఇవ్వనందుకు ఇద్దరు జడ్పీటిసి సభ్యులు, కొందరు మండల అధ్యక్షులు, సర్పంచ్‌లు తమ తమ పదవులకు రాజీనామా ఇస్తున్నట్లు ప్రకటించారు. అదే జరిగి వుంటే ఆ జిల్లా పరిషత్ ఛేర్మన్ పదవి తెలుగుదేశం గుప్పెట్లో నుంచి జారిపోయి వుండేది. అయితే నెహ్రూ జాగ్రత్తపడి, వారిని సముదాయించి ప్రమాదం తప్పించాడు. ఇంకొక ప్రక్క గోరంట్ల బుచ్చయ్య చౌదరి, బొడ్డు భాస్కరరామారావులు మంత్రిత్వ తిరస్కారంతో మాతులు బిగించి, ముసుగు తన్ని మంచం ఎక్కి వున్నారు. అయితే

ఎమ్మెల్యే ముందు నడుస్తారా?

రాష్ట్రంలో నడుస్తున్న రాజకీయ నాటకాన్ని తెలుగుదేశం పార్లమెంట్ సభ్యులు సునిశితంగా పరిశీలిస్తున్నారు. ఎమ్మెల్యేలకంటే ఎంతో ముందు నుంచి చంద్రబాబు పట్ల అసమ్మతి పెంచుకున్న రాజకీయ జీవులు వీరు. కాని పేద వాడి కోపం పెదవికి చేటు అన్న సామెత గుర్తు వచ్చి నిశ్శబ్దంగా వుండి పోయారు. పేరుకే పదవులు తప్ప తాము ఢిల్లీలో సాధిస్తున్నది ఏదీ లేదని, కేంద్ర క్యాబినెట్‌లో చేరివుంటే ఈ పాటికి తమకు ఎమ్మెల్సీ పదవులు బాగా గిట్టుబాటు అయి వుండేవని, తమ కంటే చిన్న పార్టీలైన డిఎంకె వంటి వారు కేంద్ర మంత్రులుగా కావల్సిన పనులు జరిపించుకుంటుంటే - తాము మాత్రం దిక్కులేని పక్షుల

తొరవ 7వ పేజీలో

బొడ్డు వారిని మాత్రం ముద్రగడ ఎంతో బుజ్జగించి ప్రస్తుతానికి సర్దిచెప్పాడు. ముద్రగడ పొడ గిట్టని ఎమ్మెల్యేల త్రయం - తోట త్రిమూర్తులు, పర్వత బాపనమ్మ, ఎస్. వీరభద్రరావు - ఒకటిగా చేరి తమకు నచ్చిన రీతిలో నిరసన తెల్పడానికి సన్నద్ధులౌతున్నారు.

రంగారెడ్డి జిల్లా వలె పత్రికలకెక్కి, ప్రత్యేక సమావేశాలు పెట్టి రచ్చ చేయనప్పటికీ తూర్పు గోదావరి జిల్లాలో తిరుగుబాటు కిరణాలు తీవ్రంగానే వెలికి వచ్చాయి. ఇక ఎన్నేళ్లు చాకిరీ చేసినా చంద్రబాబు దగ్గర ఇంతకంటే ఒరిగే మేలేది వుంది, తిరగబడితే నష్టపోయేది ఏమి వుంది అన్న మీమాంస ఎమ్మెల్యేలలో కన్పిస్తున్నది.

కీలకం కర్నూలులోనే వుంది

కర్నూలు జిల్లాలో భూమానాగిరెడ్డి కుటుంబం ముఖ్యమంత్రిపై కత్తులు నూరుతున్నది. ఫ్యాక్షన్ రాజకీయాలకు ప్రతీక అయిన ఈ జిల్లాలో ఎస్.వి. సుబ్బారెడ్డి, కె.ఇ.కృష్ణమూర్తి కుటుంబాల చుట్టు తిరుగుతున్నాయి రాజకీయాలు. అయితే జిల్లాను ఏ రీతిలోనూ ప్రభావితం చేయలేని బి.వి.మోహన్‌రెడ్డి, ఎన్.ఎం.డి ఫరూక్‌లకు ప్రాధాన్యత ఇచ్చి తమను విస్మరించడం ఎన్.వి.సుబ్బారెడ్డి సహించలేక పోతున్నాడు. గత పర్యాయమే ఆయన ఎదురు పోరాటం తలపెట్టాడు. ఈసారి ఎట్లయినా తనకు కాకుంటే తన కుమార్తె శోభానాగిరెడ్డికి మంత్రిత్వం భాయం అనే నమ్మకంతో చివరి వరకు ఎదురు చూశాడు. అవి వృధా చూపులైపోయాయి. ఆఖరునిషి కాబట్టి శోభా నాగిరెడ్డి కోపం అణుచుకోలేక తెలుగుదేశం పార్టి కార్యదర్శిత్వానికి తక్షణం రాజీనామా చేశారు. సుబ్బారెడ్డి మాత్రం కోపం కడుపులో దాచుకుని, అవకాశం కోసం ఎదురు చూస్తున్నాడు. పట్టి విమర్శలతో ఫలితం లేదు, చేసేదేదో చేతలలో చూపించాలన్నది సుబ్బారెడ్డి ప్రయత్నం. రాష్ట్ర వ్యాప్తంగా వున్న అసమ్మతి వాదులను ఒకటి చేసి, ముఖ్యమంత్రికి సవాలు విసరడం; వీలయితే పార్టిని చీల్చి చెండాడడం ఆయన లక్ష్యం అని వదంతి. ఈ దిశలో ఆయన కాంగ్రెస్ ముఖ్యులు కొందరిని ఢిల్లీ స్థాయిలో సంప్రదించాడని కూడా వినికిడి.

కనీసం జిల్లా స్థాయిలో కూడా తనకు ఎంత మాత్రం గుర్తింపు లేదన్న ఆగ్రహం బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డిలో పెల్లుబుకుతున్నది. ఇదే జిల్లాకు చెందిన టి.జి.వెంకటేష్, బి.పార్థసారథి రెడ్డి, మైనాక్షి నాయుడులు ముగ్గురూ మంత్రిత్వాలు ఆశించి, భంగపాటుకు గురై, దెబ్బతిన్న జెబ్బులతో పలే గడిస్తున్నారు.

ఒకే జిల్లాలో ఇందరు ఎమ్మెల్యేలు అలుక పాన్పులు ఎక్కడం; కాంగ్రెస్‌తో మంతనాలు సాగించడం వంటి పరిణామాల వల్ల తతిమా రాష్ట్రంలోని అసమ్మతి వాదులంతా కర్నూలు వైపు ఆసక్తిగా చూస్తున్నారు. రానున్న ఒకటి రెండు నెలల కాలంలో ఈ జిల్లా రాజకీయాలు చాలా కీలకం కానున్నాయి.

ఉత్తరాంధ్ర ఉడుకు మిడుకుగా వుంది

విజయనగరం, విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలలోనూ పరిస్థితి వుడుకు మిడుకుగా వుంది. టిడిపి పార్లమెంటరీ పార్టి నేత ఎర్రం నాయుడుపై ఈ మూడు జిల్లాల ఎమ్మెల్యేలు మండిపడుతున్నారు. తమ రాజకీయ జీవితాలను శాసించడానికి ఈయనకెవరిచ్చారు పెత్తనం అన్నది అందరి ఆవేదన. ముఖ్యమంత్రి తమను గడ్డి పోచలవలె తీసి ప్రక్కన పారేసి, ఎర్రంనాయుడు ఏమి చెప్తే అదే చేస్తుండడం వీరికి కడుపు రగిలిస్తున్నది. దాడి వీరభద్రరావు అందరికంటే ముందు అసమ్మతిని ఎలుగెత్తిచాటినా, తర్వాత నాలుక కర్చుకున్నాడు. ఒక్కరొకరిగా పత్రికలలో మాట్లాడి ఉపయోగం లేదని, ఏకీభావం కలిన వారినం

తొరవ 12వ పేజీలో

భాగ్యాస్ కాస్మోటిక్స్

రావుల షాపింగ్‌కాంప్లెక్స్, మద్రాస్ బస్టాండ్, నెల్లూరు. ఫోన్ : 344177, 327336

బ్యూటీపార్లర్ల వారికి
భాగ్యాస్ బ్యూటీపార్లర్ వారి మరో అపురూప కానుక

మా ప్రత్యేకతలు : హోల్‌సేల్ రేట్లకే రీటైల్ అమ్మకం.

- బ్యూటీపార్లర్ వారు ఇక మద్రాస్, హైదరాబాద్ వంటి నగరాలకు పెళ్లే శ్రమలేకుండా నెల్లూరులోనే దొరుకు ఏకైక మెగా షోరూం.
- అనుభవజ్ఞులైన బ్యూటీషియన్లచే నడుపబడుచున్న ఏకైక కాస్మోటిక్ షోరూం.

మా షోరూంలో దొరుకు కాస్మోటిక్స్ అనూస్, బయోటిక్, షెహనాజ్, అవాన్ (Avon), ఆయ్‌వే, ఓరిఫ్లేమ్ (Oriflame), ఫర్‌ఫ్యూమ్స్, రూమ్‌స్ప్రేయర్స్, నేచుర్స్‌వే ప్రోడక్ట్స్



మీ ...
భాగ్యశ్రీ
బ్యూటీషియన్ & కాస్మోటాలజిస్ట్

వార్షికోత్సవ శుభాకాంక్షలు



డా. సుధాకర్ గారితో
పసుపులేటి శేషయ్య - లక్ష్మీదేవమ్మ
బిట్రగుంట, నెల్లూరు జిల్లా

మాకు వివాహమై 15 సం.లు అయినను సంతానము కలుగలేదు.

సామ్రాట్ క్లినిక్‌లో చికిత్స చేయించుకున్న అనంతరం మాకు ఒకే కాన్పులో ముగ్గురు శిశువులు (ఇద్దరు బాబులు + ఒక పాప) జన్మించారు. మాకు ఈ అవకాశాన్ని ప్రసాదించిన డాక్టర్ సుధాకర్, M.S., డాక్టర్ విజయలక్ష్మి, M.D., గార్లకు సామ్రాట్ క్లినిక్ వార్షికోత్సవం శుభసందర్భముగా వారికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసుకుంటున్నాము.



సామ్రాట్ క్లినిక్
& టెస్ట్‌ట్యూబ్ బేబిసెంటర్
ఆర్.టి.సి. బస్టాండు ప్రక్కన, శోధనానగర్,
నెల్లూరు. ఫోన్: 0861 - 332137

కస్తూరిదేవి కథ సుఖాంతం!

- జి.వి.కె. స్థలం వాపసు ఇచ్చేశారు.
- ప్రజా సమస్యలపై స్పందన చూపే చొరవ మన మేధావులలో ఇంకా మిగిలి వుండడం అభినందనీయం.
- స్కూల్ కమిటీ మాత్రం తన తప్పులు దాచిపెట్టుకోవడానికి నిందాపూరిత ప్రచారాలకు దిగుతున్నది.
- కళ్యాణమండప స్థలం కూడ వెనక్కు తీసుకోవడం కమిటీ బాధ్యత.

కస్తూరిదేవి విద్యాలయం కథ కొంత మేర సుఖాంతమైంది; స్కూల్ కమిటీ నుంచి తాను లీజుకు తీసుకున్న భూమిని వెనక్కు ఇవ్వాలని నిర్ణయించారు - జివికె; దీనితో రెండు మూడు వారాలుగా టౌన్లో చర్చకు దారితీసిన ఈ అంశానికి తెరపడింది.

గోటితో పోయేదాన్ని గొడ్డలి వరకు తెచ్చింది - కస్తూరిదేవి యాజమాన్యం. కస్తూరిదేవి విద్యాలయాన్ని అభివృద్ధి చేయాలన్న జివికె సంకల్పంపై ఎవరికీ ఎటువంటి దురభిప్రాయాలు లేవు. ఆయన యాజమాన్య కమిటి ఛైర్మన్ పదవి స్వీకరించిన నాడే టౌన్లో అన్ని వర్గాల ప్రజలు అభినందించారు; స్వాగతించారు. స్కూల్ అభివృద్ధికి ఆయన రచించిన ప్రణాళికల పట్లకూడా ఎవరికి ఎటువంటి అభ్యంతరాలు లేవు; ఆయన నిధులతో నెలకొల్పే కొత్త సంస్థలకు ఆయన పేరు పెట్టడం పట్ల కూడా ఎవరు ఆక్షేపణ తెల్పలేదు. సమస్య అంతా - స్కూలకు చెందిన భూమిని 99 సంవత్సరాల లీజుకు ఇవ్వడంలోనే వచ్చింది. పొణకా కనకమ్మ వంటి త్యాగధనులు, తమ జీవితాన్ని ఆత్మార్పణ చేసి మరీ స్థాపించిన ఈ సంస్థ పరాధీనం కావడం సమంజసం కాదు అన్న భావంతోనే దినిపైనే టౌన్లో వివిధ సంఘాలు వారు స్పందించారు; సమావేశాలు జరిపారు. అందులోను ఈ లీజ్ వ్యవహారాన్ని స్కూల్ యాజమాన్యం చాలా రహస్యంగా పెట్టడం అనుమానాలకు దారి తీసింది. ఒక మంచి వుద్దేశంతో తలపెట్టిన పనిలో, అదీ ఒక ప్రజల పరమైన సంస్థలో జరిగే పనిలో దాపరికాలు వుంతవల్సిన అవసరం లేదు.

కాని కస్తూరిదేవి కమిటి పెద్దలు ప్రతిదీ తమ స్వంత వ్యవహారంగా భావించారు; ఎవరికి తోచింది వారు వూహించుకోవడం తప్ప నిజానిజాలు తెలుసుకునే అవకాశం లేకుండా చేశారు; ఫలితంగా చిన్న సమస్య పెద్దది అయ్యింది; వీధులకెక్కింది. మొదటనే తాము ఏ వుద్దేశంతో స్థలం లీజుకు ఇస్తున్నది, అందులో ఏ ఏ కార్యక్రమాలు చేపడుతున్నది, వాటివల్ల సంస్థకు ఎట్టువంటి ప్రయోజనం కల్గుతున్నది బహిరంగ పర్చివుంటే ఇంతటి మన స్థాపాలకు తావు వుండేది కాదు. ఈ సమస్య వివాదంగా మారిన వెంటనే లీజు రద్దుకు సిద్ధమై, అమెరికా నుంచి ఫోన్ సందేశం పంపారు జివికె రెడ్డి గారు; అయితే ఆయన్ను ఒప్పించ వచ్చుననే దింపుడు కళ్లెం ఆశతో రెండు వారాలపాటు రద్దు నిర్ణయం బయట పెట్టకుండా దాచిపెట్టింది యాజమాన్యం. చివరకు ఆయనే పూనుకుని, దినపత్రికలలో ప్రకటన ద్వారా తన నిర్ణయాన్ని ప్రకటించారు. టౌన్ ప్రజల మనోభావాలను మన్నించి, అందుకు అనుగుణంగా నడుచుకున్న జివికెని అభినందిస్తున్నాము.

అయితే ఈ వివాదం ఎవరో ఏదో దురుద్దేశంతో లివెత్తింది అన్న తప్పుడు అభిప్రాయాన్ని వ్యాపింప చేస్తున్నారు కమిటి సభ్యులు. జివికె రెడ్డి గారికి కూడా అటువంటి సమాచారమే అందించినట్లున్నారు. చాలా సంకుచిత ధోరణి అది. జివికె నెల్లూరు మీద అభిమానంతో ఒక మంచి పని చేస్తానని ముందుకు వస్తే అభినందించేవారు తప్ప, తప్పించే వారు ఎవరుంటారు? కస్తూరిదేవి వంటి సంస్థలు బాగుపడితే ఎవరికైనా సంతోషమే కాని, పాడు పడిపోవడం ఆనందం ఎట్లా అవుతుంది? దినిపై మూడు వారాల క్రితం జమీన్‌రైతు పత్రిక చేసిన విమర్శలు, విశ్లేషణలకు నేరుగా సమాధానం చెప్పకుండా ఒక దినపత్రికలో ప్రకటన రూపంలో సమాధానం చెప్పారు కమిటి కార్యదర్శి జె.వి.రెడ్డి. స్కూల్ నిర్వహణకు సంబంధించి మేము వేసిన ప్రశ్నలకు మాకే నేరుగా సమాధానం చెప్పడం సమంజసం. వేరొక పత్రికలో డబ్బిచ్చి ప్రకటన వేసుకోవడంలోనే - కమిటి నిర్వహణలో స్పష్టత, పారదర్శకత లేదన్న నిజం వ్యక్తమౌతున్నది. ఆ ప్రకటనలో కూడా తడబాటు కన్పిస్తున్నది. స్కూలకు సంబంధించి దాదాపు 15లక్షల రూపాయల ఫిక్స్‌డ్ డిపాజిట్ నిధులు మాయం అయ్యాయని మేము వ్రాశాము. ఆ ప్రకటన మొదటి పేరాలో 15 లక్షల రూపాయల డిపాజిట్ అనేది ఏది లేదని చెప్పారు; నాలుగవ పేరాలోకి వచ్చేటప్పటికి 17లక్షల 83వేల రూపాయల డిపాజిట్‌లో 11లక్షల 60వేల రూపాయలు మాత్రమే వాడామని చెప్పారు. పరస్పర విరుద్ధమైన సమాచారం ఒకే ప్రకటనలో ఇవ్వడంలో జివి. రెడ్డిగారి ఆంతర్యం ఏమిటో మాకే తెలియదు.

సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సుల నిర్వహణలో టౌన్‌లోని తతిమా కాలేజీలన్ని లాభాలు గడిస్తున్నప్పుడు కస్తూరిదేవి విద్యాలయానికి మాత్రం నష్టాలు ఎందుకు వస్తున్నాయి. అన్నది మా రెండవ ప్రశ్న. దానికి సూటిగా సమాధానం చెప్పలేక పోయారాయన. ఫీజులకంటే జీతాలు ఖర్చు అధికంగా వుంది కాబట్టి రాబడి చాలలేదని చెప్పారు. జీతాలు అన్ని కాలేజీలలోను వుంటాయి కదా? పైగా ఈ కోర్సులకు ఒక్కొక్క విద్యార్థిని నుంచి 12వేల వరకు ఫీజు వసూలు చేశారు; కాన్వెంట్ స్కూల్ విద్యార్థుల నుంచి 5వేల వరకు డొనేషన్ దండారు. ఆ డబ్బు ఎట్లా పోయిందో వివరించడం ఆయన చేత కాలేదు.

సినిమా హాళ్ల నిర్మాణం కోసం గునుపాటి, మేగోరి కుటుంబీకులు లీజుకు తీసుకున్న భూమిలో కళ్యాణ మండపం కట్టడానికి కమిటి పబ్లిక్ ఇవ్వడం తప్పు అన్నది మా వ్యాఖ్య. దానికి తప్పించుకో చూసే సమాధానమే వచ్చింది జె.వి.రెడ్డి గారి నుంచి. మొదటి లీజ్ పత్రంలోనే సబ్ లీజు హక్కు వుందని, తాము ప్రత్యేకంగా ఎటువంటి హక్కు ఇవ్వలేదని చెప్పారాయన. అదే నిజమైతే - ఆ స్థలం కొన్న వారు మళ్లీ కస్తూరిదేవి కమిటి వద్దకు ఎందుకు వచ్చారు, కమిటి తీర్మానం ఎందుకు చేసింది? మొదటి లీజ్ పత్రం ఆధారంగానే దాన్ని కొన్న వారు కళ్యాణ మండపం కట్టుకోవచ్చు కదా? ఇరవయ్యేళ్ల పాటు వివాదాస్పదమైన ఈ అంశంలో

కొరవ 11వ పేజీలో

అభినందనలు






సిద్ధాంతపరమైన రాజకీయాలలో తండ్రి **స్వర్గీయ సోమిరెడ్డి రాజగోపాల రెడ్డి** ఆశయాలకు ప్రతిరూపమై,
ప్రజాసేవారంగంలో మేనమామ **స్వర్గీయ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డికి** నిజమైన వారసుడై, స్వర్ణాంధ్ర సాధనకు
నడుం బిగించిన ప్రియతమ ముఖ్యమంత్రి **శ్రీ నారా చంద్రబాబు నాయుడుకు** అభిమాన పాత్రుడై
సమాచార శాఖ మంత్రిగా

శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

ప్రభుత్వానికి ... ప్రజలకు మధ్య వారధిగా
జిల్లా అభివృద్ధికి రథసారథిగా, మరెన్నో అప్రతిహత
విజయాలను సాధించాలని, రాజకీయ రంగంలో అద్భుతాలు
సృష్టించాలని హృదయపూర్వకంగా కోరుకుంటూ,
శుభాకాంక్షలు అందజేస్తున్నాము.



శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి
సమాచార శాఖామంత్రి



శ్రీ నారా చంద్రబాబునాయుడు
ముఖ్యమంత్రి



సోమిరెడ్డి శ్రీనివాసులురెడ్డి
మాజీ మండలాధ్యక్షుడు, తోటపల్లి గూడూరు



ఆర్.ఎన్. ప్రసాద్ నాయుడు
అనిల్ ఇంజనీరింగ్ కన్‌స్ట్రక్షన్స్, నెల్లూరు

పీపుల్స్‌వార్‌పై పోటో!

కేంద్రంలో మన ముఖ్య మంత్రి పలుకుబడి రాష్ట్ర అభివృద్ధి పనులకు వుపకరించక పోయినా పీపుల్స్ వార్ నక్సలైట్లపై పోటో చట్టం ప్రయోగించ డానికి మాత్రం పనికి వచ్చింది. తీవ్రవాద నిర్మూలన కోసం కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన పోటో చట్టం పరిధిలోకి పీపుల్స్ వార్ నక్సలైట్లను చేర్చడానికి హోంమంత్రి అద్వానీ సమ్మతించాడు.

మన రాష్ట్రం ఎదుర్కొంటున్న కీలక సమస్యలలో నక్సలైట్ల హింసాకాండ ప్రధానమైనది. ఎన్ని ఎన్‌కౌంటర్లు జరిపినా, ఎంత పోలీసు బలగాన్ని నియోగించినా నక్సలైట్ల అదుపు ప్రభుత్వాలకు అలవికావడం లేదు. 1960 దశకం చివరిలో రైతాంగ పోరాటంగా శ్రీకాకుళం పంటి జిల్లాలలో ప్రారంభమైన నక్సలైట్ల సాయుధ పోరాటం నిరంతరాయంగా కొనసాగుతూనే వుంది. ఆరంభం నాటికి ఇప్పటికి వీరి పోరాట తీరులో, గమనంలో, సిద్ధాంత నిబద్ధతలలో, లక్ష్యాల నిర్దేశంలో చాలా మార్పులు వచ్చిన మాట వాస్తవం. గ్రామాలలోని ఫ్యూడల్ భూస్వామ్య వ్యవస్థ పీడన నుంచి పేద ప్రజానీకాన్ని విముక్తం చేయడానికి ఉద్దేశించిన పోరాటం - ఎన్నో మలుపులు తిరిగింది. ఇప్పటి నక్సలైట్ల పోరు ఎవరి మీద, ఎందు కోసం అన్న ప్రశ్నలకు సాధారణ ప్రజలే కాదు, వారిని సమర్థించే మేధావి వర్గాలు కూడా సమాధానం చెప్పలేని పరిస్థితి నెల కొనివుంది. ప్రజల కోసం ప్రజలు ప్రారంభించిన విప్లవ ఉద్యమం వలే కాక పోలీసుల కోసం మిలిటెంట్ల గెరిల్లా సమరంగం నడుస్తున్నది ఇది.

నక్సలైట్లు రోజుకొక కొత్త వ్యూహంతో నడుస్తున్నారు. ఒక రోజు రైల్వే స్టేషన్లు తగలబెడితే, మరొక రోజు రాజకీయవాదుల ఇళ్లు పేల్చి వేస్తున్నారు; ఒక రోజు పోలీసు స్టేషన్లపై దాడి చేస్తే మరొక రోజు మందుపాతరలు పెట్టి నేతలను బుగ్గిపాలు చేస్తున్నారు. కేవలం పోలీసులకు ఎరగా వాడడం కోసం కూడా కొన్నిసార్లు విధ్వంస కాండ సృష్టిస్తున్నారు. పోలీసులు అదే తీరులో నక్సలైట్ అన్నవాడు కన్పడితే కాల్చి పారేస్తున్నారు. అరెస్ట్ చేయడం, కోర్టుకు పెట్టడం వంటి చట్టపర చర్యలపై పోలీసులకు నమ్మకం వున్నట్లు కన్పించడం లేదు. దానితో ఎన్‌కౌంటర్లు వారి దినచర్యలలో భాగమై పోయాయి. పత్రికలు, ఇతర సమాచార సాధనాలుకూడా ఇటు నక్సలైట్ల హింసాకాండ పట్ల, అటు పోలీసుల ప్రతీకార చర్యల పట్ల ఒక రకమైన నిర్లిప్తతను పెంచుకుంటున్నాయి. రోజూ జరిగే తంతుకు రచ్చ ఎందుకన్నట్లు వుంది వాతావరణం.

ఈ రెండు పక్షాల మధ్య పోరులో ప్రజలు నలిగి పోతున్నారు. తెలంగాణా జిల్లాల్లో దారుణంగా వుంది వాతావరణం. ఇర్ర రాత్రి పూట పచ్చి వాకిట నిలబడిన నక్సలైట్లకు ఆశ్రయం ఇవ్వక తప్పదు - కాదంటే అన్నలు ఆగ్రహిస్తారు. వారికి అన్నం పెట్టిన సమాచారం అందినా పోలీసులు వాలిపోయి చిత్ర హింసలకు గురి చేస్తారు; పోలీసులకు సమాచారం అందించారన్న సందేహం కల్గిన వాడినల్లా పట్టుకుని, కత్తికొక కండగా నరుకుతున్నారు నక్సలైట్లు. ఎప్పుడేమి జరుగుతుందో తెలియని భయానక పరిస్థితులలో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బ్రతుకుతున్నారు తెలంగాణా గ్రామీణ ప్రజానీకం. ఎమ్మెల్యేలు, మండల అధ్యక్షులు, సర్పంచ్‌ల వంటి ప్రజా ప్రతినిధులకు దినదిన గండం నూరేళ్ల ఆయుష్షు అయిపోయింది. అన్నలకు ఎప్పుడు ఎందుకు కోపం వస్తుందో తెలియదు; కోపం వస్తే చావు భాయం. ముందు చంపడం, ఆ తర్వాత తీరికగా క్షమాపణ చెప్పడం నక్సలైట్లకు అలవాటై పోయింది. శ్రీపాదరావు హత్య పట్ల నక్సల్ నేతల ఆత్మ విమర్శ ఈ కోవకు చెందిందే.

ఒక లక్ష్యం, గమ్యం లేకుండా హింస, హింస కోసమే అన్న తీరులో నక్సలైట్లు పోరాటం చేస్తుండడంతో పోలీసులకు ఎన్‌కౌంటర్లు చేయడం సులువై పోయింది. మొత్తానికి భాగం ఎన్‌కౌంటర్లు నేలం ప్రతీకార హత్యలని తెల్సినా ప్రజలలో విరసన, సానుభూతి పెల్లుబగడం లేదు. నక్సలైట్ల పోరాటం తమ కోసమని, తమ సుఖం కోసం వారు ప్రాణార్పణ చేస్తున్నారని బడివరకు ప్రజలలో ఒక అభిప్రాయం వుండేది. ఆ సానుభూతిని పూర్తిగా కోల్పోయారు నక్సలైట్లు. ఇందుకు కారణం వారి విధానాలు, పోరాట మార్గాలే.

ఈ నేపథ్యంలో నక్సలైట్లపై పోటో చట్టం ప్రయోగించ బోతున్నాడు మన ముఖ్యమంత్రి. దీని

జమీన్‌రైతు

వల్ల నక్సలైట్ల సమస్య అదుపులోకి వస్తుందన్నది భ్రమ. ఎన్‌కౌంటర్ల చావులకు వెరవని గెరిల్లా యోధులు చట్టం పెట్టే చిత్ర హింసలకు భయ పడతారా? ఈ కొత్త చట్టం వల్ల నష్ట పోబోతున్నది ప్రజలు మాత్రమే నన్నది నిష్ఠుర సత్యం. పోలీసు అధికారులకు ఎవరి మీద కష్టం కల్గితే వారిని పట్టి స్టేషన్‌కు తెచ్చి, నరకం చూపించడానికి ఇదొక అవకాశంగా వుపకరిస్తుంది. డీఎస్పీ స్థాయి అధికారి సమక్షంలో ఒక సాక్షి చెప్పే మాటలు నిందితులపై నేర నిరూపణకు సాక్ష్యంగా పరిగణించడం ఈ చట్టంలోని ఒక విశేష భాగం. అనుమానితులను నిర్బంధించి, నెలల పర్యంతం జైలులో కుళ్ళ, విస్తృత అధికారం సైతం పోలీసులకు దాఖలు పరుస్తున్నది ఇది.

వేర విచారణ పద్ధతులు, నిందితులపట్ల అనుసరించవల్సిన కనీస మానవీయ దృక్పథం వంటి విషయాలలో ఈషన్మాత్రం శ్రద్ధ లేని పోలీసు యంత్రాంగానికి ఇటు వంటి అధికారాలు ఇస్తే జరిగేది ఏమిటో గత చరిత్ర అవలోకిస్తే అర్థమై పోతుంది. రావణ కాష్ఠం వంటి నక్సలైట్ల సమస్య నిర్మూలనకు ముఖ్యమంత్రి ప్రయత్నం చేయడంలో తప్పు లేదు కాని అందుకోసం పోటో వంటి రాక్షస చట్టాల అమలు మాత్రమే మార్గం అని తలపోయడం మాత్రం విచారకరం. ఈ చట్టం అమలు అమాయక పౌరులు యాతన పడకుండా కాపాడగల్గిన వ్యవస్థ ప్రభుత్వం వద్ద లేదు. ఈ చట్టం అమలులో వున్నంత కాలం పోలీసులు యమకింకరులను తలపింప చేయడం భాయం. ఈ వాస్తవాన్ని అర్థం చేసుకుని, ఈ చట్టం అమలుకు కొన్ని పరిమితులు విధిస్తూ పోలీసులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం అవసరం. లేకుంటే రాపంలో రాక్షస రాజ్యం నెలకొంటుంది.

జమీన్‌రైతు

7.12.1951

పేజీలు: 12 వెల: 0-3-0

ఏ.సి.సుబ్బారెడ్డి రాజీనామా వంగల్లు ఎన్నిక

4తేది జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం జరిగింది. దానిలో అధ్యక్షుడు ఏ.సి.సుబ్బారెడ్డి గారు తాను అభ్యర్థిగా వుండి అహర్నిశం ఎలక్షను కార్యక్రమంలో నిమగ్నుడై వున్నందున జిల్లా అంతటా తిరిగి పనిజేయడానికి వీలులేకుండా ఏర్పడినందున తన అభ్యర్థి పదవికి రాజీనామా ఇచ్చిరి. వారి స్థానే వంగల్లు కోదండరామిరెడ్డి గారు అధ్యక్షులుగా ఎన్నుకోబడిరి. ఇది వీరివురి సమైక్యతకు ఎక్కువ దోహదమిస్తుంది. కాంగ్రెస్ ద్వార ఎక్కువ పని జేయడానికి కూడా అవకాశమేర్పడింది. వీరిరువురు కలసి ప్రతిదినం తాలూకాలో అన్ని గ్రామాలలో సంచరిస్తున్నారు. కోదండ రామిరెడ్డి గారు తనవర్కర్లనంతా వెంటకొని ముమ్మేకంగా ఏ.సి.సుబ్బారెడ్డి గారిని బలపరుస్తున్నారు. దినదినం కాంగ్రెసు బలం తాలూకాలో పెచ్చి పోతున్నది. ఏ.సి.సుబ్బారెడ్డి గారి విజయం ఇప్పటికి పూర్తిగా రూఢియైనది. ఇతర పక్షాల బలం దినదినం సన్నగిల్లి పోతున్నది. ఇంతకు ముందు ఇతర పక్షాలు బలపడడానికి కారణం కాంగ్రెసు ప్రచారం ముందుగా ప్రారంభించక పోవడమే.

జిల్లా బోర్డు వైస్‌ప్రెసిడెంటు శ్రీనివాసులు రెడ్డిగారు కూడా వీళ్లకో బాగా సహకరించి కూడా తిరుగు తున్నాడు. ఇది వరకు భేదభావాలన్నీ సమసిపోయినవి.

రామచంద్రారెడ్డికి ఓటమి తప్పదు

దక్షిణ పార్లమెంటు స్థానం కాంగ్రెస్ అభ్యర్థి వెన్నెలకంటి రాఘవయ్య గారికి పూర్తి అనుకూలత ఏర్పడింది. కాంగ్రెసు, ఎన్నికల ప్రచార రంగంలో దిగక ముందు ప్రత్యర్థులంతా బలంగానే కనపడ్డారు. కాదు బలంగా వున్నామని ప్రచారం చేసుకొన్నారు. కాని కాంగ్రెస్ అభ్యర్థులను నిర్ణయించి - కార్యరంగంలోకి పురికొల్పటానికి వీరి కాళ్లు చల్లబడ్డాయి. దీనికి తోడు ఏ.సి. కోదండరామిరెడ్డి, శ్రీనివాసులు రెడ్డి అందరూ ఏకమయ్యారు. దీనితో కాంగ్రెసుపై పోటి జేస్తున్న రామచంద్రారెడ్డి, రాఘవరెడ్డి గారలతో నిరాశ ద్యోతకమౌతున్నది.

తరువ 10వ పేజీలో

50 పైసల క్రితం ధరం

జనవాణి

కాకులను కొట్టి గద్దలకేస్తారా?

బాకీలు వసూలు చేసి భారం తగ్గించాలి!

జాతీయ బ్యాంకుల ద్వారా పెద్ద పెద్ద రాజకీయ నాయకులు, పారిశ్రామిక వేత్తలు తీసుకొన్న డబ్బు లక్ష కోట్ల రూపాయలు మొండి బాకీలుగా తేలింది. ఈ బాకీలు రాబట్టుకోలేక కేంద్ర ప్రభుత్వం సామాన్య, మధ్యతరగతి ప్రజలపై బడ్జెట్‌లోపన్నులు వేస్తోంది. అప్పులు చేసిన జాతీయ బ్యాంకులకు, కేంద్ర ప్రభుత్వం మళ్లీ అప్పులు ఇవ్వడం లేదు. ఇది మంచి పద్ధతి కాదు. అప్పులు తీసుకొన్న వారిపై కఠినంగా వ్యవహరించి పేరుకు పోయిన లక్ష కోట్ల రూపాయలు తిరిగి రాబట్టాలి. లేకుంటే ఈ మొండి బాకీలను పూర్తిను రేపటి బడ్జెట్‌లో మళ్లీ పన్నులు పెంచి తీరుతారు. కాకులను కొట్టి గద్దలకేసే పద్ధతికి కేంద్ర ప్రభుత్వం స్వస్తి చెప్పాలి.

నెల్లూరు వి.పోలిరెడ్డి

ఆదాలకు అన్యాయం

ఆదాల ప్రభాకరరెడ్డిని మంత్రి పదవి నుంచి తొలగించడం అన్యాయం. చంద్రబాబు తనకు కేటాయించిన ఇళ్లమంత్రి పదవిని ఆయన సమర్థవంతంగా నిర్వహించారు. చిన్నపాటి అవినీతికి కూడా పాల్పడలేదు. ఆదాల ప్రభాకరరెడ్డి ట్రస్ట్ ద్వారా ఎన్నో ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టి స్వంత డబ్బులే ఖర్చు పెట్టాడు. తెలుగుదేశం పార్టి జిల్లా కార్యాలయాన్ని అందంగా కట్టించాడు. అధికారాన్ని మామూళ్ల కోసం ఏనాడు వెదించలేదు. అటువంటి వ్యక్తివి, స్వగ్రామం ఇందుపూరులో అండలేక వూరు వదిలిపెట్టి పోయిన, గ్రామానికి కించిత్ సహాయపడని వ్యక్తి వైశ్రాయ్ ప్రభాకరరెడ్డి మాటలు విని పదవి నుంచి తొలగించడం దారుణం. ఆదాల ప్రభా

తరువ 10వ పేజీలో

ఓన్లీ విమల్ వారి పండుగ సంబరాలు
సూటింగ్స్, షర్టింగ్స్, రెడీమేడ్స్, శారీస్
రు. 200/- కొనుగోలుపై గిఫ్ట్ కూపన్ పొందండి.
కవాసాకి బజాజ్ (బాక్టర్), ఎయిర్ కండీషనర్, కలర్ టి.వి. ని గెలుపొందండి.

రెండవ బహుమతి : 1 Tonne ఎయిర్ కండీషనర్
ఇంకా 100 POCKET CALCULATORS
మొదటి బహుమతి : కవాసాకి బజాజ్ (బాక్టర్)
మూడవ బహుమతి : 21" కలర్ టి.వి.
తే 1-12-2001 ది నుండి 31-1-2002 వరకు
VIMAL ఓన్లీ విమల్ ఉదయాంజలి

కుస్తీకి బస్తీలో సవాల్!

నెల్లూరు సభలో సోమిరెడ్డి శంఖారావం

నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీలో రగులుతున్న రావణకాష్టం చల్లారేట్టు లేదు. మంత్రి వర్గం నుంచి ఆదాల ప్రభాకరరెడ్డికి ఉద్వాసన, సోమిరెడ్డి పదవి నివేదన పార్టీలో కక్షల కార్పిచ్చు రేపింది. రాజకీయాలలో వరుసకు అందరికీ బావ అయిన పరసా రత్నం తప్ప పాపం చంద్రమోహన్‌రెడ్డితో ఒక్క ఎమ్మెల్యే కూడా ఇప్పుడు లేరు. మంత్రిగా సోమిరెడ్డి జిల్లాలో అడుగు పెట్టిన శుభసమయంలో రాజకీయ వైధవ్యం ప్రాప్తించిన రమేష్‌రెడ్డి, కొమ్మి లక్ష్మయ్యనాయుడు లాంటి మాజీలు తప్ప ఆయనకు స్వాగతం చెప్పిన స్థాయి కల్గిన నేతలు లేక పోవడం విశేషం. రాష్ట్ర స్థాయిలో చర్చనీయాంశమైన జిల్లా తెలుగుదేశం పార్టీలో వర్గపోరును, చంద్రమోహన్‌రెడ్డి, బ్రతిమాలో, భంగపడో ఒకదారికి తెచ్చుకుంటాడని ఆశించిన వారికి నిరాశ మిగిలింది. మంత్రిగా నెల్లూరులో రైలు దిగీదిగడంతోనే, ఆదాలతోనూ, ఆయనకు మద్దతు ఇస్తున్న ఎమ్మెల్యేలు ప్రసన్న, దుర్గా ప్రసాద్, వేణుగోపాలరెడ్డి, విజయ రామిరెడ్డిలతో కయ్యానికి కాలుదువ్వారు. గాంధీ విగ్రహం వద్ద జరిగిన బహిరంగ సభలో వారి నుద్దేశించి పరుష పదాలతో పరోక్షంగా విమర్శలు గుప్పించారు. వాళ్ల దగ్గర ఉన్నది నా దగ్గరలేనిది డబ్బు మాత్రమేనని అంటూ ఆదాల అండ్ కంపెనీ ఎమ్మెల్యేలపై ధ్వజం ఎత్తారు. ఎన్ని కోట్లు పెడితే, ఇంత ప్రజాభిమానం

తొరవ 11వ పేజీలో



నిమాచారమంత్రిగా బాధ్యతలు స్వీకరించి తొలిసారి నెల్లూరు వచ్చి గాంధీరాము వద్ద జరిగిన సభలో మాట్లాడుతున్న సోమిరెడ్డి. ఏర్పేసిన అశేష జనవాహిని.

అధికారులూ! పారాహుషార్!!

చంద్రమోహన్ రెడ్డి

జిల్లాలోని వివిధ శాఖల అధికారులు హుషారుగా పనిచేసి అన్ని పథకాల అమలులో జిల్లాను ముందుంచేలా చేయాలని సమాచార మంత్రి చంద్రమోహన్‌రెడ్డి కోరారు. 4తేది రోడ్లుభవనాల శాఖ అతిథి గృహంలో మంత్రి సోమశిల, తెలుగుగంగ, ట్రాన్స్‌కో, పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బి అధికార్లతో జరిపిన సమీక్షా సమావేశంలో కూలంకషంగా చర్చించి పలు ఆదేశాలు, సూచనలు చేశారు. జిల్లాలో ఆయకట్టుదారుల నుండి కోటి రూపాయలు శిస్తు వసూలు చేసి సంబంధిత నీటిసాగు సంఘాలకు బదలీ చేస్తున్నామని, ఈ సంవత్సరం నీటి శిస్తు కింద ఐదు కోట్ల రూపాయలకు డిమాండ్ విడుదల చేశామని ఈ నిధులతో నీటి సాగు సంఘాలు సప్లయ్ ఛానల్ పంట కాల్వల అభివృద్ధి పనులు చేపడ్తారని మంత్రి చెప్పారు. చవటపాళెం డ్రైయిన్‌కు ఒక కోటి 20లక్షలు మంజూరు చేస్తున్నట్లు వివరించారు. జిల్లాలో నీటి పారుదల శాఖకు సంబంధించిన ఎ.పి. ఇ.ఆర్.పి. పథకం ద్వారా 16.45 కోట్ల రూపాయలతో 225 పనులు మంజూరు చేయగా 129 పనులు పూర్తయ్యాయని మిగతా పనులు పురోగతిలో వున్నాయన్నారు. ట్రాన్స్‌కో ఆధ్వర్యంలో 2001-2002 సంవత్సరంలో 144 కాలనీల విద్యుద్దీకరణ లక్ష్యం కాగా ఇప్పటి వరకు 28 కాలనీల్లో పూర్తయ్యిందని మిగిలినవి పురోగతిలో వున్నాయన్నారు. నెల్లూరు టౌన్‌లో ఏర్పడిన విద్యుత్ లో ఓల్టేజి సమస్యను నివారించేందుకు పెద్దాస్పత్రి ఆవరణలో వున్న అర ఎకరా భూమిని సేకరించి సబ్‌స్టేషన్ నిర్మించేందుకు నిర్ణయం తీసుకొన్నట్లు తెలిపారు. విద్యుత్ శాఖలో కొత్త కండెన్సర్ల కొనుగోలుకు 10కోట్లు మంజూరు చేస్తున్నట్లు కూడా మంత్రి చెప్పారు. పంచాయతీరాజ్ శాఖ ద్వారా ప్రధాన మంత్రి సడక్ యోజన, పనికి ఆహార పథకం, ఇతర పథకాల క్రింద మంజూరైన పనులు శాఖాపరంగా వున్న సిబ్బందితో సర్దుబాటు చేసుకొని చేయమన్నారు. ఆర్‌అండ్‌బి శాఖ పరిధిలో

తొరవ 11వ పేజీలో

సరదా, సరదా సిగరెట్టు ఖాకీలకది పెసరట్టు!

బహిరంగ ప్రదేశాల్లో ధూమపానాన్ని నిషేధిస్తూ సుప్రీంకోర్టు జారీ చేసిన ఉత్తర్వు పోలీసుల పాలిట వరమయ్యింది. పోలీసులు ఈ చట్టాన్ని సాకుగా చూపి పలువుర్ని అదుపులోకి తీసుకొని వారి వద్ద మూడు పందల రూపాయల నుంచి 500 రూపాయల వరకు లంచం తీసుకొని కేసు లేకుండా వదిలేస్తున్నారు. ఈ చట్టం సాకుగా చూపి సిగరెట్ జేబుల్లో పెట్టుకొని వున్న వాళ్లను సైతం అరెస్ట్ చేస్తున్నారు. నెల్లూరు ఆర్టీసి బస్టాండ్, ఆత్మకూరు బస్టాండ్లలో ఈ మధ్య ఇటువంటి ఆరెస్ట్‌లు జరిగాయి. కొత్తగా కోర్టు జారీ చేసిన ఉత్తర్వుల మేరకు రూపొందించిన 12 ఆఫ్ ఎపిపి యాక్ట్ క్రింద బహిరంగంగా ధూమపానం చేస్తూ పట్టుబడిన వారిని కోర్టుకు హాజరు పరిస్తే 50 రూపాయల నుంచి 100 రూపాయల వరకు న్యాయమూర్తి జరిమానా విధిస్తారు. ఈ చట్టం అమలౌతున్న నవంబరు 1తేది నుంచి డిసెంబర్ మొదటి వరకు పోలీసులు టౌన్‌లో వంద మందిని ఈ చట్టం ప్రకారం అరెస్ట్ చేసి కోర్టుకు హాజరుపర్చారు. జిల్లా కోర్టు వద్దే సిగరెట్లు తాగుతున్న ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకొని వారి వద్ద డబ్బులు తీసుకొని వదలిపోరు. టౌన్‌లోని నర్తకి సెంటర్, అంబుజాసెంటర్, ఆర్టీసి బస్టాండ్, వేదాయపాళెం సెంటర్, స్టోన్‌హౌస్‌పేట ప్రాంతాల్లో పోలీసులు ఈ చట్టాన్ని ఆసరాగా తీసుకొని పలువుర్ని అదుపులోకి తీసుకొనే డ్రామా

నెల్లూరుసంగతులు

నడిపించి సాయంత్రానికి జేబులు నింపుకొంటున్నారు. ధూమపానం చేయడం చట్ట ప్రకారం నిషిద్ధం కాదు. కాని బహిరంగ ప్రదేశాల్లో మాత్రమే నిషిద్ధమని ఎస్పీ చెబుతున్నా పోలీసులు వినక సామాన్యులపై తమ ప్రతాపం చూపుతున్నారు. టౌన్‌లో పనిచేసే చాలా మంది ఎస్ఐలు, ప్రభుత్వ ఉన్నతాధికారులు చట్టం అమలులోకి వచ్చాక

తొరవ 11వ పేజీలో

శ్రీ సాయిబాలాజి ఫాస్ట్‌ఫుడ్స్ • శ్రీ సాయిబాలాజి ఫాస్ట్‌ఫుడ్స్ • శ్రీ సాయిబాలాజి ఫాస్ట్‌ఫుడ్స్

కృతజ్ఞతలు

శ్రీ సాయిబాలాజి ఫాస్ట్‌ఫుడ్స్

శాకాహారము & మాంసాహారము

మినిబైపాస్‌రోడ్డు సర్కిల్, అయ్యప్పగుడిప్రక్కన, నెల్లూరు - 524 004, ఫోన్ : 315777

- అనుభవం కల్గిన మాష్టర్లచే షడ్రుచుల సమ్మేళనం.
- అన్ని రకముల శుభకార్యములకు ఆర్డర్లపై క్యాటరింగ్ చేయబడును.
- పార్శిల్ విభాగం కలదు. • అతి తక్కువ అందుబాటు ధరలు.
- చైనీస్, నార్త్ ఇండియన్ మరియు తండూరి మా ప్రత్యేకత.

3.12.2001 తేది ప్రారంభోత్సవానికి విచ్చేసి జయప్రదం చేసిన

శ్రీ ఆనం వివేకానందరెడ్డి
నెల్లూరు ఎమ్మెల్యే

శ్రీ కె. వెంకటేష్
ప్రొప్రయిటర్, బాలాజీ బార్ & రెస్టారెంట్

శ్రీ వై. జయరామసుబ్బారెడ్డి
5వ పట్టణ సబ్‌ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీస్

గార్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
మా హృదయపూర్వక కృతజ్ఞతలు.

మీ ...

సిహెచ్. పూర్ణచంద్రకుమార్

శ్రీ సాయిబాలాజి ఫాస్ట్‌ఫుడ్స్ • శ్రీ సాయిబాలాజి ఫాస్ట్‌ఫుడ్స్ • శ్రీ సాయిబాలాజి ఫాస్ట్‌ఫుడ్స్

అందుబాటైన ఖర్చుతో ఆధునిక దంతవైద్యం (ఫిక్స్‌డ్ పళ్ళు)

మా స్మైల్ సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాల ప్రథమ వార్షికోత్సవ సందర్భంగా ప్రతిరోజూ తీసి పెట్టుకొనే కట్టుడు పళ్ల ప్రయాస లేకుండా, శాశ్వతంగా ఒకటి, రెండుగాని ఎన్ని పళ్లనైనా అమర్చు ఆధునిక దంత వైద్య విధానాన్ని అతిస్వల్ప ఖర్చుతో తక్కువ ఆదాయ వనరులు గలవారికి మా స్మైల్ దంత వైద్యశాలలో అమర్చబడును. ఈ అవకాశం 6.12.2001 నుండి 16.12.2001 తేది వరకు మాత్రమే, ఈ సదవకాశాన్ని వినియోగించుకో మనవి.

అందుబాటైన ఖర్చుతో ఆధునిక దంతవైద్యం (కట్టుడుపళ్ళు)

మా స్మైల్ సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాల ప్రథమ వార్షికోత్సవ సందర్భంగా పళ్ళు (దంతములు) పూర్తిగా కాని లేక కొన్ని మాత్రమైనా కాని లేనివారికి కృత్రిమంగా కట్టుడు పళ్ళు అత్యాధునిక వైద్య విధానంతో స్వల్ప ఖర్చుతో మా స్మైల్ దంత వైద్యశాలలో అమర్చబడును. ఈ సదవకాశం 6.12.2001 నుండి 16.12.2001 తేది వరకు మాత్రమే.

వివరాలకు సంప్రదించండి :

స్మైల్ సూపర్ స్పెషాలిటీ దంతవైద్యశాల

రమేష్‌రెడ్డి నగర్, ఆర్.టి.సి. బస్టాండు దగ్గర, నెల్లూరు.3. ఫోన్: 330949

మంచాలపై వృద్ధనేతలు

కావలి రాజకీయాలలో పోరాడి పోరాడి తలపండిన ఇద్దరు వృద్ధ నాయకులు ప్రస్తుతం అనారోగ్యంతో బాధపడుతున్నారు. వీరిలో ఒకరు దేశం నాయకుడు గొట్టిపాటి కొండపనాయుడు కాగా, మరొకరు కాంగ్రెస్ నాయకుడు కలికి యానాదిరెడ్డి. మారుతున్న కాలంలోనూ, తమ ప్రాభవాన్ని కోల్పోకుండా రాజకీయాలలో వీరిద్దరూ మనగలడం

అనారోగ్యంలో కలికి, గొట్టిపాటి

వోషం. మండల పరిషత్ ఎన్నికల్లో తనకు ఎదురుదెబ్బ తగిలినప్పటికీ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ పగ్గాలు తన చేతిలోనే వుంచుకొని 'కలికి యానాదిరెడ్డి' పెత్తనం చెలాయిస్తున్నారు. నియోజకవర్గంలో తనకంటూ వున్న బలమైన వర్గాన్ని కాపాడుకుంటూ, పార్టీలో వివాదరహితంగా, అందరికీ తగు సూచనలు యిస్తూ, తన గౌరవాన్ని కాపాడుకుంటూ గొట్టిపాటి కొండపనాయుడు రాజకీయం చేయిస్తున్నారు. వయసు పైబడుతున్న దృష్ట్యా ఈ మధ్య కాలంలో యిద్దరూ అనారోగ్యంతో బాధపడ్తూ వుండటంతో మంచమెక్కి విశ్రాంతి తీసుకొంటున్నారు. కలికి యానాదిరెడ్డి కావలిలో తన ఇల్లుదాటి బైటికి వచ్చి కూడా నాలుగైదు నెలలవుతోంది. నాలుగు రోజుల క్రితం జరిగిన మునిసిపల్ ఛైర్మన్ గ్రంధి యానాదిశెట్టి కుమారుడి పెళ్లిలో తళుక్కున మెరిసి 'కలికి' మాయమై పోయారు. రెండు నెలల క్రితం జరిగిన కారు ప్రమాదం

కొరవ 8వ పేజీలో



నెల్లూరులోని ప్లైల్ సూపర్ స్పెషాలిటీ దంతవైద్యశాల ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వివేకానందరెడ్డి, చిత్రంలో డాక్టర్ కిరణ్, ఈనాడు యూనిట్ మేనేజర్ కామేశ్వరరావు, డాక్టర్ ఉమ్రాన్ వున్నారు.

పెన్నవారధికి "కోబ్రా" కాటు!

నెల్లూరులో జరుగుతున్న పలు కాంట్రాక్ట్ పనులకు నాసిరకం సిమెంటు వాడడం పరిపాటయ్యింది. అత్యంత ప్రాముఖ్యమైన పెన్నా వారధి షట్టర్ కటాఫ్ వాల్ నిర్మాణానికి నాసిరకం సిమెంటును వాడడం వల్ల ఇటీవల వచ్చిన వరదకు ఈ పని చేసినట్లు ఆనవాళ్లు లేకుండా మొత్తం కొట్టుకపోయింది. కాని కాంట్రాక్టర్ మాత్రం రెండు రకాల బిల్లులు పొంది లాభపడ్డారు. ఈ పని జరుగుతున్న సమయంలోనే ఇది నాసిరకంగా వుందని అందరూ గగ్గోలు పెట్టారు. కాని అధికార్లు పట్టించుకోలేదు. కాంట్రాక్టర్ అదృష్టం బాగుండి వరద లొచ్చి మొత్తం కొట్టుక పోయింది. పెన్నా ఆనకట్ట వద్ద షట్టర్ నెం.48 నుండి 109 వరకు నదిలో కటాఫ్ వాల్ నిర్మించేందుకు ప్రభుత్వం 20లక్షలు మంజూరు చేసింది. ఈ పని చేసేందుకు అనుమతి పొందిన పద్మనాభ కన్స్ట్రక్షన్స్ ఎండాకాలంలో ఈ పనులు చేయాల్సి వుండగా, వర్షా కాలంలో పనులు మొదలెట్టారు. ముందుగానే ఈ

20 లక్షల అవినీతి వరద

పనికి ఇన్సూరెన్స్ చేయించారు. నాసిరకం కోరమండల్ కింగ్ కోబ్రా సిమెంటుకు తోడు పెద్ద సైజు కంకరవాడి పనిచేస్తుండగా వరద నీళ్లు తగిలి తగలగానే మొత్తం కొట్టు కెళ్లింది. నీటిపారుదల శాఖాధికారులతో ముందుగానే మామూళ్ల ఒప్పందాలు వుండడం వల్ల పదిలక్షల రూపాయల బిల్లులు ఇచ్చేశారు. మిగతా మొత్తం కూడా ఏదోవిధంగా డ్రా చేసుకొనేందుకుమళ్లీ ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు తెలిసింది. పనంతా పూర్తయినట్లు, నష్టపోయిన దానికంటే రెట్టింపు ఎస్టిమేషన్ వేయించుకొని కైయించేసుకొన్నట్లు తెలిసింది. 1825 సంవత్సరంలో ఈ ఆనకట్టను నిర్మించారు. అప్పటి నుంచి మరమ్మత్తుల పేర కోట్లాది రూపాయలు ఖర్చు పెడుతున్న ఆనకట్ట బాగుపడిన దాఖలాలు లేవు.

మిస్టరీహత్యపై పలుకోణాల్లో దర్యాప్తు

నెల్లూరు టౌన్‌లోని అశోక లాడ్జిలో జరిగిన యువకుడి దారుణ హత్య దర్యాప్తు పోలీసులకు సవాల్‌గా మారింది. హంతకులు తెలివిగా హత్యచేసి మృతుని తలను, అతను వేసుకొన్న దుస్తులు, చివరికి చెప్పులను కూడా తీసుకెళ్లిపోవడం బట్టి హంతకులుఊరితెరిసి వాళ్ళై వుంటారని పోలీసుల అనుమానం. విజయవాడ నుండి వచ్చిన పోలీసు జాగిలం పరైస సమాచారం అందించకపోవడంతో నిరుత్సాహపడిపోయి వున్న పోలీసులకు వెంకటాచలం సమీపంలోని కనుపూరు చెరువులో దొరికిన తల, ప్లాస్టిక్ కవర్లు, దుస్తులు దర్యాప్తుకు ఒకింత సహాయకారులుగా నిలిచాయి. పోలీసులు తలను గుర్తించే పరికి తలవెంట్రుకలు ఊడిపోయి, కళ్లు, పెదాలను పురుగులు తినేశాయి.వాతుడు ధరించివున్న బ్లాకలర్ 'లీ' కంపెనీ టీ షర్టును తల పడేసిన ప్రాంతంలో కాల్చడానికి ప్రయత్నించారు. కాని ఈ టీ షర్టు కొంత మేరకు మాత్రమే కాలింది. దీనికి తోడు రక్తం మరకలతో వున్న మూడు బనీయన్లు కూడా పోలీసులకు దొరికాయి. వీటిలో ఒక బనియన్‌పై హతుడి శరీరంపై ఎన్ని కత్తిపోట్లు వున్నాయో, ఆ బనియన్‌పై కూడా అన్ని రంధ్రాలే పడివున్నాయి. మిగిలిన రెండు బనియన్లపై కూడా కొన్ని రక్తపు మరకలు వుండడంతో లాడ్జిలో

కొరవ 8వ పేజీలో

కావలి అసమ్మతి గడపదాటింది

చంద్రమోహన్ రెడ్డికి మంత్రిత్వంతో కావలి రాజకీయాలలో ముఖ్యంగా తెలుగుదేశం పార్టీలో ప్రకంపనలు మొదలయ్యాయి. మంత్రి చంద్ర మోహన్‌రెడ్డిని వ్యతిరేకిస్తున్న ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాలరెడ్డి కావలిలో తన పట్టును నిలుపుకోవడానికి ఎత్తులు మొదలెట్టారు. ఇప్పటికే కావలి దేశంలో, ఎమ్మెల్యేను వ్యతిరేకిస్తూ దూరంగా వున్న నాయకులంతా కొత్త పరిణామంతో ఒక్కటయ్యారు. మొదటి నుండి పార్టినే అంటిపెట్టుకుని వున్న మాజీ పట్టణ అధ్యక్షుడు, ప్రస్తుత సాగునీటి సంఘ అధ్యక్షుడు అయిన కేతిరెడ్డి రాంకోటారెడ్డి హుషారుగా వున్నాడు. తిరిగి రాజకీయ కార్యకలాపాలు మొదలెట్టారు. పార్టీలో తన పరిచయాలు ఎంత లోతుగా వున్నప్పటికీ, మిడిసిపడక, దేశం ఆవిర్భావం నుండి పార్టీలోనే వున్న ఏకైక నాయకుడిగా గుర్తింపు పొందిన రాంకోటారెడ్డిని, ఎమ్మెల్యే వేణుగోపాలరెడ్డి అకారణంగా దూరం చేశారన్న బాధ ఆయన అనుయాయులలో బలంగా వుంది. గత మున్సిపల్ ఎన్నికల్లో తన ఓటమికి ప్రధాన కారణం ఎమ్మెల్యేనని ఇప్పటికీ కేతిరెడ్డి విశ్వసిస్తున్నారు. ఎన్నికలలో ఓడినప్పటి నుండి, ఆయనను ముప్పతిప్పలు పెట్టడంలో వంటేరు ముందున్నారు. వ్యక్తిగతంగా, వ్యాపార పరంగా కూడా ఎమ్మెల్యే, కేతిరెడ్డిని నానా తిప్పలు పెట్టారు. అన్నింటినీ ప్రశాంతంగా భరించిన కేతిరెడ్డికి, సోమిరెడ్డికి మంత్రి పదవి దక్కగానే వెయ్యి ఏనుగుల బలం వచ్చినట్లయ్యింది. మంత్రికి, కేతిరెడ్డి చాలా దగ్గర బంధువు. ఇదే అదనుగా కేతిరెడ్డి పావులు కదిపి, ఎమ్మెల్యేను వ్యతిరేకించి పార్టీకి దూరంగా వుంటున్న నాయకులను కూడ దీస్తున్నారు. రాజధాని నుంచి నెల్లూరుకు వస్తున్న మంత్రి సోమిరెడ్డి చంద్ర మోహన్‌రెడ్డికి 3తేది కావలిలో లభించిన ఘనస్వాగతం వంటేరు వర్గీయుల్లో దడ పుట్టించింది. మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్ ఎం.వి.రామిరెడ్డి, మాజీ జడ్పీటిసి సభ్యుడు నాయుడు రాంప్రసాద్, మాజీ

కొరవ 8వ పేజీలో

జిల్లావార్తలు

తీపివ్యాధికి తియ్యని చికిత్స - ద్వితీయ హార్షికోత్సవం

మా అభివృద్ధికి సహకరించినందుకు, మాకెంతో విలువైన సూచనలందించిన సహ డాక్టర్ల వలన, హితైషులైన మిత్రుల వలన "మాకిది ద్వితీయ వార్షికోత్సవమేకాదు - ద్వితీయ హార్షికోత్సవం" కూడా.

మా వార్షికోత్సవం సందర్భంగా "ఉచిత షుగర్ (చక్కెర) వ్యాధి శిబిరం" మా హాస్పిటల్‌నందు నేడు (తేది 9-12-2001, ఆదివారం) నిర్వహించబడును.

ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోమని మనవి (ఉదయాన్నే ఏమీ భుజించకుండా రావల్సిందిగా విజ్ఞప్తి)

"ఉచితంగా" పరీక్షలు చేసి మందులు కూడా ఇవ్వబడును.

మా ప్రత్యేకతలు

- ★ అడ్మిట్ చేయకుండా షుగర్‌ను తగ్గించటం. తక్కువ ఖర్చుతో చక్కెర వ్యాధికి చికిత్స.
- ★ ప్రతీ శుక్రవారం రూ. 300/-లకే చక్కెర వ్యాధిగ్రస్తులకు కిడ్నీ, గుండె మరియు కంటి పరీక్షలు చేయబడును.
- ★ ఆటోఅనలైజర్‌తో అన్నిరకములైన రక్త పరీక్షలు నిర్వహణ.
- ★ ఆహార నియమాలను విపులంగా వివరించడం.
- ★ థైరాయిడ్ హార్మోన్లు మొదలైన హార్మోన్ల పరీక్షలు ప్రతి రోజు నిర్వహించడం.
- ★ థైరాయిడ్ వ్యాధి గ్రస్తులకు చికిత్స.
- ★ హార్మోన్ల హెచ్చు, తగ్గుల మూలంగా సంతానం లేనివారికి చికిత్స.
- ★ అవాంఛిత రోమాల నివారణకు చికిత్స.
- ★ ఋతు చక్ర సమస్యలకు చికిత్స.
- ★ ఎదుగుదలలేని వారికి చికిత్స.
- ★ స్థూల కాయానికి చికిత్స.



డా॥ పి. మీనాక్షి సుందరి, యం.డి.,
డయాబెటిస్ & హార్మోనల్ థెరపి స్పెషలిస్టు

మీనాక్షి చక్కెర వ్యాధి & హార్మోన్ వ్యాధుల సెంటర్
గాంధీనగర్, సండేమార్కెట్ దగ్గర,
పంజాబ్ నేషనల్ బ్యాంక్ ప్రక్కన, పాగతోట, నెల్లూరు-1
ఫోన్ : 336468

నెల్లూరు వుబుసుకులు

"అభిరుచి" పట్ల అంత అభిమానం ఆశ్చర్యకరం

సికింద్రాబాద్ సరోజినిదేవి రోడ్ లోని అభిరుచి హోటల్ మొన్న 1తేది రాజకీయవాదులు, అధికారుల ముట్టడితో కోలాహలంగా కన్పించింది. నెల్లూరీయుడు, కొత్తపాళెం గ్రామ పూర్వనివాసి - బాబులొరెడ్డి హోటల్ ఇది. పుష్కర కాలం పైనుంచి నడుస్తున్నది. నెల్లూరీయుల భోజన రుచి చూడాలంటే అభిరుచిలో అన్నం తినవల్సిందే అన్న పేరు వచ్చేటట్లు తీర్చి దిద్దాడు దీన్ని బాబులొరెడ్డి. దానికి అనుబంధంగా, ప్రక్కనే కొత్త శాఖ ప్రారంభించారు. రిబ్బన్ కత్తిరింపు పారిశ్రామికవేత్త ముళ్లపూడి హరిశ్చంద్ర ప్రసాద్ చేతుల మీదుగా జరిగింది.

ఈ ప్రారంభానికి వచ్చిన వారి జాబితావింటే బొరా అన్పించక మానదు. కేంద్ర మంత్రులు వెంకయ్యనాయుడు, బండారు దత్తాత్రేయ, ప్రమోద్ మహాజన్, సిఎల్పీ నేత డాక్టర్ వైఎస్. రాజశేఖరరెడ్డి, పారిశ్రామికవేత్త పర్వతరెడ్డి రవీంద్రరెడ్డి, పలువురు తెలుగుదేశం, బిజెపి, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్పీలు, పోలీసు అధికారులు దండు కట్టి వచ్చారు. ఒక చిన్న హోటల్ ప్రారంభానికి అన్ని వర్గాలకు చెందిన అతిరథ మహారథులు తరలి రావడం ఒక విచిత్రమైతే - కనీసం ఆహ్వాన పత్రిక కూడా వేయకుండా ఫోన్ పిలుపుతో అందరిని తన వద్దకు రప్పించుకున్న బాబులొరెడ్డి చాతుర్యం మరీ విశేషం.

నెల్లూరీయులు ఎక్కడ వున్నా తమ ప్రత్యేకత ఏదో ఒక రూపంలో కాపాడుకుంటూనే వుంటారు. బాబులొరెడ్డి స్పెషాలిటీ - స్నేహసంపద. చేసేది చిన్న వ్యాపారమైనా పెద్దలందరితో మిత్రత్వం నెరపగల్గడం అభినందనీయం. ఆయనకు, ఆయన కొత్త హోటల్‌కు మా అభినందనలు.

వేనాటి మునిరెడ్డి అకాల మరణం

జిల్లా కోఆపరేటివ్ బ్యాంక్ అధ్యక్షుడు, జిల్లా తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షుడు వేనాటి మునిరెడ్డి హఠాత్తుగా మరణించారు. ఇటీవల కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడు తుండినారాయన. అయితే అది ప్రాణం తీసేంత తీవ్రమైందని ఎవరూ వూహించలేదు. ఆయన వయస్సు కేవలం 55 ఏళ్లు. భార్య, ఇద్దరు కుమారులు వున్నారు.

జిల్లా రాజకీయాలలో మునిరెడ్డిది ఒక ప్రత్యేక శైలి. గత పది పేనేళ్లుగా సూళ్లూరుపేట రాజకీయాలు తన కనుసన్నలలో తిప్పుతున్న చతురుడు మునిరెడ్డి. ఈ నియోజక వర్గం రిజర్వుడ్ కావడంతో తనకు స్వయంగా ఎమ్మెల్యే అయ్యే యోగం లేకున్నా - ఎప్పుడు నిరుత్సాహానికి లోను కాలేదు. ఏ ఎన్నిక వచ్చినా ముందు నిలబడే వాడు. తన వ్యాపారాలకు భంగకరమని తెల్సినా ఏనాడు పార్టీ మారే ఆలోచన చేయలేదు. జిల్లాలోని రాజకీయ వర్గాలకు అతీతంగా వుండడం మునిరెడ్డి విశేషం. తన పని తాను చేసుకుని వెళ్లడం తప్ప ఏ వివాదంలో తల దూర్చేవాడు కాదు. అందువల్లనే ఆయన మరణం పట్ల పార్టీలకు అతీతంగా అందరూ ఆవేదన వ్యక్తం చేశారు.

సూళ్లూరుపేట డి-రిజర్వ్ కానున్నదని వార్తలు వచ్చే సమయంలో, తన జీవిత కాలపు కోరిక తీరకుండానే అకాల మరణం చెందిన మునిరెడ్డికి మా ప్రగాఢ సానుభూతి తెలియ జేస్తున్నాము. ఆయన సోదరుడు చంద్రారెడ్డికి తన అన్నతో సాన్నిహిత్యం జాస్తి; ఈ వియోగ దుఃఖం ఆపుకోవడం ఆయనకు సాధ్యపడే పని కాదు. వారి కుటుంబానికి మా సానుభూతి. *

అసమ్మతీయులకు పట్టపగ్గాలు లేవు- మంత్రికి పదవీసుఖం మిగలడంలేదు!

జిల్లా కొత్త మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిపై వంటి కాలి మీద లేస్తున్నారు - తతిమా తెలుగుదేశం ఎమ్మెల్యేలు. మాజీ మంత్రి ఆదాల ప్రభాకరరెడ్డి నేతృత్వంలో - నల్లపరెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి, ఉదయగిరి విజయరామిరెడ్డి, కావలి వేణుగోపాలరెడ్డి, బల్లి దుర్గా ప్రసాద్‌రావులు నల్గురు కలిసి రాజీ లేని పోరుకు సిద్ధమౌతున్నారు. వారి సమరోత్సాహం చూడ ముచ్చటగా వుంది. తెలుగుదేశం పార్టీలో ఇంత బహిరంగంగా అసమ్మతి కార్యక్రమాలు చేపట్టడానికి చాలా సహనం కావాలి. ఇన్నేళ్ల చరిత్రలో ఎప్పుడు ఎరుగని తీరు ఇది. ఒకరకంగా రాష్ట్రంలోనే కొత్త చరిత్రకు ఆదాల ప్రభాకరరెడ్డి శ్రీకారం చుట్టాడనాలి. అందరికంటే ముందుగా సిఎం ఎదుట నిస్సంకోచంగా తన అసమ్మతి తెలిపింది ఆయనే. ఆ తర్వాత ప్రతి జిల్లాలో ఆ నిప్పు రాజుకున్నది. ప్రభాకరరెడ్డిని చూసినా తర్వాతే అందరూ నేరుగా ముఖ్యమంత్రి వద్దకు వచ్చి మరీ తిట్ల దండకం విప్పారు.

ప్రభాకరరెడ్డితో పాటు తతిమా ఎమ్మెల్యేలు కూడా అంత నిబ్బరంగా, దృఢంగా నిలబడడం విచిత్రం. చంద్రమోహన్‌రెడ్డి మా దృష్టిలో మంత్రే కాదు పొమ్మంటున్నారు వారు. మొన్న 7తేది ఉదయం జిల్లాలో చంద్రమోహన్‌రెడ్డికి పోటీగా ఒక ప్రదర్శన. కొన్ని కార్యక్రమాలు జరపాలని తలపెట్టారు. అయితే వేనాటి మునిరెడ్డి మరణం వల్ల ఆ అసమ్మతి రథపను 14తేదికి వాయిదా వేసుకున్నారు. కేవలం పథలతో పరిపెట్టుకోకుండా అధికారులను ఇరకాటంలో పెట్టడానికి, ప్రభుత్వానికి పెచ్చరిక చేయడానికి ఒక సమిష్టి సమావేశం ప్రకటించారు వీరు నలుగురు కల్సి పాపం కలిక్టరకు పెద్ద సంకటమే ఈ పరిణామం. రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్యేల స్ఫూర్తితో ఈ కార్యక్రమం పెట్టుకున్నట్లున్నారు వారు.

సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డికి మంత్రి పదవి పచ్చిందన్న సుఖం లేకుండా పోయింది. ఒక్క పరుపా రత్నం తప్ప వెంట ఎవరూ లేరు. మునిసిపల్ ఛైర్మన్ కల్సి వస్తున్నప్పటికి ఆమె గొంతెమ్మ కోరికలు తీర్చడం, రమేష్‌రెడ్డి నస భరించడం మానవ మాత్రులకు సాధ్యం కాదు. జిల్లాలో మెజార్టీ శాసన సభ్యులు ప్రతిపక్షాల కంటే తీవ్రంగా తనను సతాయిస్తుంటే మంత్రిత్వం సుఖం ఎట్లా మిగులుతుంది. వీరిని కల్పుక పోవడానికి నానా తంటాలు పడుతున్నాడాయన. అయితే ఆ ప్రయత్నాలు వికటించడం దురదృష్టకరం. చంద్రమోహన్‌రెడ్డి బలహీనతలలో ముఖ్యమైనది వాచాలత్వం. నెల్లూరుకు పచ్చిన రోజు గాంధీ బొమ్మ దగ్గర జరిగిన సభలో అసమ్మతీయులనుద్దేశించి చేసిన వ్యాఖ్యలు వారిని మరింత రెచ్చగొట్టాయి. వారి దగ్గర డబ్బు వుంది, నా దగ్గర జనం వున్నారు అన్నారాయన.

తొరవ 7వ పేజీలో

బి.పి. షుగర్, సైనస్, కీళ్లనొప్పులు, మలబద్ధకం, మానసిక దిగులు (డిప్రెషన్) మొ॥ ఎన్నో సమస్యలకు ఒకేఒక్క చక్కని పరిష్కారము

ఋషిశక్తియోగ శిక్షణాతరగతులు

ఉచిత పరిచయ కార్యక్రమం
9.12.2001 తేది ఆదివారం
సాయంత్రం 6.00 గంటలకు

స్థలం :

నోట్‌బుక్స్ మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్ హాల్, పాగతోట, నెల్లూరు

వివరాలకు : ఋషి సంస్కృతి ప్రచార కేంద్రం
బారకాసు, నెల్లూరు
ఫోన్: 335133, 341195

Giri Ads, Ph: 323244

ఓం నమో శ్రీనివాసాయ నమ: ! ఓం నమ:శివాయ !!

ఆర్యా !

మూలపేటలోని శ్రీ మూలస్థానేశ్వర స్వామివారికి దేశంలోని అన్ని జ్యోతిర్లింగాలను నెల్లూరీయులు అందరూ ఒకేచోట దర్శించాలనే సత్‌సంకల్పంతో **శ్రీ మూలస్థానేశ్వరస్వామి వారికి జ్యోతిర్లింగ ద్వారమును, శ్రీ భువనేశ్వరి అమ్మవారికి అష్టలక్ష్మి ద్వారమును** సమర్పించాము. అందరికీ శ్రీ స్వామివారు, అమ్మవారు దీవెనలు ఇవ్వాలని ప్రార్థిస్తున్నాము.

లోకాస్సమస్తా సుఖినోభవంతు ...

మన్నెం ఫ్యామిలీ, కావుపీధి, నెల్లూరు

శుభప్రారంభం

7.12.2001 తేది శుక్రవారం బుచ్చిరెడ్డిపాళెంలో **కే.శే. షేక్ ఖాజామొహిద్దీన్** కుమారుడు

డాక్టర్ **గౌస్ మొహిద్దీన్**, B.D.S., (దంత వైద్యులు) గారిచే

నాజ్ సూపర్ స్పెషాలిటీ దంతవైద్యశాల

బుచ్చిరెడ్డిపాళెం, నెల్లూరు జిల్లా

నూతనంగా ప్రారంభింపబడుచున్నది. దంతములకు సంబంధించిన అన్ని రకముల వ్యాధులకు క్రొత్త పద్ధతుల ద్వారా, అత్యాధునిక వైద్య పరికరములతో చికిత్స చేయబడును.

ప్రారంభోత్సవానికి విచ్చేసి మమ్మ ఆనందింపజేయ ప్రార్థన.

... డాక్టర్ గౌస్ మొహిద్దీన్

నేత దొరక్క

12వ పేజీ తొరవ

ప్రతి నిముషం ప్రాణాలు పిడికిట్లో పెట్టుకుని బ్రతకవల్సిన పరిస్థితి. మంత్రిత్వం దొరికితే రక్షణ దట్టంగా వుంటుంది. శాసన సభ్యులకు ఆ స్థాయిలో సెక్యూరిటి కల్పించడం తమ తరం కాదని పోలీసులు తేల్చి చెప్పేశారు. నియోజక వర్గాలలో తిరగడం మాను కోండి అని మాత్రం సలహా ఇస్తున్నారు.

ఈ నేపథ్యంలో తెలంగాణా జిల్లాలలో అసమ్మతి ఉధృతి తీవ్రంగా వుంది. వరంగల్ జిల్లా ఎమ్మెల్యే ఎరబల్లి దయాకరరావు రంగారెడ్డి ఎమ్మెల్యే వరసలో జిల్లా మంత్రి కడియం శ్రీహరిపై విరుచుక పడుతున్నాడు. ఆయన్ను మంత్రిగా గుర్తించేది లేదు పొమ్మన్నాడు. మరొక ఎమ్మెల్యే సుధాకరరావు సైతం తీవ్రమైన నిరాశా నిస్పృహతో మండి పడుతున్నాడు.

ఎందెందు వెదికి చూసినా అందందు కలదు అసమ్మతి

ఈ జిల్లా ఆ జిల్లా అని పట్టి చెప్పవల్సిన అవసరమే కన్పించడం లేదు. ఎందెందు వెదికి చూసినా అందందు నారాయణుడు వుంటాడని ప్రహ్లాదుడు చెప్పినట్లు అన్ని జిల్లాలలోను అసమ్మతి పొగలు, సెగలు కన్పిస్తున్నాయి. నెల్లూరు సంగతి తెల్సిందే; అనంతపురం జిల్లాలో పరిటాల రవి అగ్రహారం దగ్గుడై వున్నారు. ప్రత్యర్థుల నుంచి వున్న ప్రాణభయం, వరసపెట్టి జరిగిన కాంగ్రెస్ నేతల హత్యలలో తన పేరు ఎక్కడ ఇరికిస్తారోనన్న జంకుతో బయటపడడం లేదు కాని, అవకాశం దొరికితే కాటు వేయడానికి సిద్ధంగా వున్నాడాయన. చిత్తూరు జిల్లాలో పెద్దగా అలజడి లేకపోయినా చదలవాడ కృష్ణమూర్తి, రాజశేఖరరెడ్డిలలో అలుక వుంది; కడపలో రామసుబ్బారెడ్డికి మంత్రిత్వం ఇవ్వడం తతిమా వారికెవరికీ ఇష్టం లేదు. హైదరాబాద్ సిటిలో కృష్ణ యాదవ్ ఆగ్రహం పెదవి దాటనప్పటికీ రేపటి కార్పొరేషన్ ఎన్నికలలో దాని ప్రభావం వుండి తీరుతుంది.

నాయకత్వమే లోపం

ఒకేసారి ఇన్ని జిల్లాలలో ఇంత మంది అసమ్మతి వాదులుగా మారి పోయినా దాని ప్రభావం పార్టిపై కన్పించక పోవడానికి ప్రధాన కారణం - నాయకత్వ లోపం. పిల్లి మెడలో గంట కట్టగల్గిన వారు ఎవరో తెలియక అసమ్మతి వాదులంతా అయోమయంలో పడిపోతున్నారు. విశ్వసనీయత, తమ ప్రయోజనాలు కాపాడగల్గిన సమర్థత, తిరుగుబాటు లేవదీస్తే కడవరకు ఐక్యంగా నడిపించి ప్రభుత్వాన్ని కదిలించగల్గిన చేవ కల్గిన నేత ఎవరూ ఇప్పటి వరకు బయటకు రాలేదు. దానితో ఎవరికి వారు, జిల్లాల వారీగా, గ్రూపుల వారీగా, తమ వ్యక్తిగత స్థాయిలో అసమ్మతి అగ్నిని రాజేస్తూ కాలక్షేపం చేస్తున్నారు. వీరందరిని సమైక్యం చేసే నేత దొరికితే మాత్రం తెలుగుదేశం కొంప కొల్లేరు కావడం ఖాయం.

ఎమ్మీలు

మొదటి పేజీ తొరవ

పలె మంత్రులను దేవిరించవల్సి వస్తున్నదని ప్రతి తెలుగుదేశం ఎమ్మెల్యే కడుపు మంటగా వుంది. ఎన్నిసార్లు మొత్తుకున్నా చంద్రబాబులో చలనం లేదు. ఆయన్ను తామేమి చేయలేమనే నిరుత్సాహంతో మనసులో ఏడుస్తూ వూరకుండి పోయారు. ఎమ్మెల్యేలు తమకంటే చెరవ చూపి ముఖ్యమంత్రిని వుడకాడించడం వీరికి సంతోషంగా వుంది. ఈ పరిణామాలు టిడిపిలో చీలికకు దారి తీసే పరిస్థితి వస్తే మాత్రం ఎమ్మెల్యేలకంటే తాము ముందు మిగలాలన్నది ఎమ్మెల్యేల కోరిక. వాజ్‌పాయి, బిజెపి నాయకత్వం చంద్రబాబును కాదని తమకు ఎటువంటి సహకారం అందించక పోవచ్చన్న సందేహం వున్నప్పటికీ - పదిహేను నుంచి ఇరవై మంది వరకు ఒక త్రాటి మీద నడవగల్గితే ప్రధాన మంత్రికి తమ మాట వినక తప్పదన్న భరోసాతో ప్రయత్నాలు మొదలు పెట్టారు ఎమ్మెల్యేలు. హైదరాబాద్ కంటి ధిల్లీలో అసమ్మతి సందడి కాస్తిగా వుంది ఇప్పుడు.

అసమ్మతి

6వ పేజీ తొరవ

ఈ మాట పట్టుకుని చంద్రమోహన్‌రెడ్డిని తిట్టతో వుక్కిరి బిక్కిరి చేస్తున్నారు అసమ్మతీయులు.

ఈ రభస ఇట్లానే కొనసాగితే జిల్లాలో తెలుగుదేశం పరువు పోస్ట పోలు కావడం ఖాయం. మధ్యలో అధికారులు అడకత్తెరలో పోకచెక్కలై నలిగి పోతారు. ముఖ్యమంత్రి ఈ పరిణామాలన్నింటిని చోద్యం పలి చూడడం తప్ప జోక్యం చేసుకోవడం లేదు. ఆయన పూనుకుంటే తప్ప ఏదీ చక్కబడే అవకాశం లేదు.

* * *

వి మల్ జంక్షన్ వారి పండుగ సంబరాలు

సూటింగ్స్, షర్టింగ్స్, డ్రెస్ మెటీరియల్స్

రు. 200/- కొనుగోలుపై లక్కీ కూపన్ పొందండి.

హీరోహోండా, కలర్ టి.వి., ఫ్రిజ్ ను గెలుపొందండి.



తే 20-10-2001 ది నుండి 15-1-2002 వరకు

ఫోన్: 325420

వి మల్ జంక్షన్ కాపువీధి నెల్లూరు

రవి డయాబిటిస్ రీసెర్చ్ సెంటర్

రాఘవ సినీ కాంప్లెక్స్ దగ్గర, పాగతోట, నెల్లూరు. ఫోన్ : 306879

డయాబిటిస్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ (యూరప్‌లోని క్రొయేషియలో మేటి సంస్థ యందు) పూర్తిచేసి, డయాబిటిస్ రెటినోపతిపై పరిశోధనలు చేసి, స్విట్జర్లాండ్‌లో ఫుట్‌కేర్ ట్రీట్‌మెంట్‌లో నిపుణత సాధించి, సంవత్సరకాలంగా జిల్లా వ్యాప్తంగా పలుగ్రామాలలో షుగర్ వ్యాధి అవగాహనా సదస్సులు, ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తూ మీ ఆదరణతో ప్రథమ వార్షికోత్సవం జరుపుకుంటున్నాము.

డిశంబర్ 10న ప్రథమ వార్షికోత్సవం జరుపుకోనున్న శుభతరుణాన

9.12.2001 ఆదివారం ఉదయం 9.00 గంటల నుండి సా. 5.00 గంటల వరకు మా హాస్పిటల్ నందు

డయాబిటిస్ ఎగ్జిబిషన్ **ఉచిత రక్తపరీక్షలు** నిర్వహించబడును.

● షుగర్ వ్యాధి పేషంట్లకు ప్రత్యేకమైన టి ● స్వీట్స్ ● లోక్యాలరీ చక్కెర ● డయామీల్ ● ప్రత్యేకమైన పాదరక్షలు ● మీకు మీరే రక్త పరీక్షలు చేసుకొనే గ్లూకోమీటర్ ● ఇన్సులిన్ పెన్నులు ● షుగర్ వ్యాధి గురించి ఉచిత పుస్తకాలు ఇంకా ఎన్నో ...

డయాబిటిస్ క్విజ్‌లో పాల్గొనండి... ఆకర్షణీయమైన బహుమతులు పొందండి...



డా॥ B.V.S. రవిశంకర్, M.B.B.S., D.Diab (Europe), షుగర్ వ్యాధి నిపుణులు



అభివృద్ధికి నిదర్శనం చంద్రన్నకు కిరీటం

సర్వేపల్లి నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషిచేసి సమర్థుడైన నేతగా పేరొంది రాష్ట్ర మంత్రివర్గంలో సమాచార శాఖ మంత్రిగా పదవీబాధ్యతలు చేపట్టిన

శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి గారికి

ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు.

భార్గవి ఆక్వాఫీడ్ ఫ్యాక్టరీ

తోటపల్లిగూడూరు, నెల్లూరు జిల్లా, ఫోన్ : 371235, 371236
ఆఫీసు : శ్రీనివాస అగ్రహారం, మిలీనియం సబ్‌స్టేషన్ ఎదురుగా, బైపాస్ రోడ్డు, నెల్లూరు.
ఫోన్ : 345824, 330799

పెన్నవారథి

5వ పేజీ తొరవ

దిగిన ముగ్గురు, నిద్రపోయేందుకని బట్టలు తీసివేసి బనియన్లు, లుంగీలు ధరించాక ఈ హత్య చోరని పోలీసులు తలపోస్తున్నారు. పనంతా పూర్తి చేాక శుభ్రంగా కడుక్కొని రక్తం పడిన బనియన్లు తీసివేసి మామూలు దుస్తుల్లో వెళ్లిపోయినట్లు భావిస్తున్నారు. చెరువులో దొరికిన తలను లాడ్జి సిబ్బంది గుర్తించారు. తలదొరికిన తర్వాత పోలీసు దర్యాప్తును వేగిర పర్చింది. సోమ, మంగళవారం రాత్రులు గాంధీబొమ్మ సెంటర్‌లోని ఆటో, కారు డ్రైవర్లను ఈ విషయమై విచారించారు. హంతకులను పట్టుకొనేందుకు టౌన్ సిఐ సాయిరమణరావు, వన్‌టౌన్ ఎస్‌ఐ రామకృష్ణ, కానిస్టేబుళ్లు లక్ష్మీనరసయ్య, శేములతో డిఐజి వినయరంజన్ రే ప్రత్యేక టీమును ఏర్పాటుచేశారు. ఆరు నెలల క్రితం మనుబోలు వద్ద తలకోసిన మహిళ శవం, చింతారెడ్డిపాళెం దొంక వద్ద ఒక మహిళపై అత్యాచారం చేసి కాల్చడం, వరికుంటపాడు ఎస్‌ఐ వెంకటేశ్వర్లు హత్యకేసులు మిస్టరీలుగానే మిగిలి వున్నాయి. అశోకా లాడ్జి హత్యకేసును కూడా పోలీసులు మిస్టరీ జాబితాలో చేర్చక హంతకులను పట్టుకొనే దిశగా దర్యాప్తు చేయాల్సి వుంది.

వృద్ధనేతలు

5వ పేజీ తొరవ

నుండి సురక్షితంగా బయటపడినప్పటికీ, డాక్టర్లు విశ్రాంతి అవసరమని చెప్పడంతో 'కలికి' బయటకు రావడం మానేశారు. స్థానిక ఎన్నికల అనంతరం ప్రశాంతంగా వున్న ఈ యిద్దరు నాయకులు, ప్రస్తుతం మారిన రాజకీయ సమీకరణలో మంచం లోనే ఉంటూ ఏ విధంగా పావులు కదుపుతారోనని ఎదురు చూస్తున్నారు.

జిల్లావార్తలు

5వ పేజీ తొరవ

పట్టణాధ్యక్షుడు గుర్రం నరసింహం, మాజీ మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ ప్రభాకర్‌నాయుడు, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి బొమ్మ కోదండం వంటి వారేకాక, ఇతర కాంగ్రెస్, దేశంలోని ఛోటా నాయకులులతో కలసి కేతిరెడ్డి రామకోటారెడ్డి కావలి రైల్వే స్టేషన్‌లో దడబడలు సృష్టించారు. దేశంలో 'రామత్రయం'గా పేరుగాంచిన నాయకులు ఒకే చోట కలవడం ఈ మధ్య కాలంలో ఇదే ప్రథమం. వార్డు కౌన్సిలర్లుగాని, పట్టణ నాయకులుగానీ గైర్హాజరు అయినప్పటికీ భారీగా బనసమీకరణ జరిగింది. ఇదంతా ఒక ఎత్తయితే, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మంత్రి అయినప్పటి నుండి ఎమ్మెల్యే



హైదరాబాద్ కాచిగూడ సిఐ బి.వి. రాజు ద్వితీయ కుమారుడు శ్రీనివాసవర్మ, బి.ఇ., డాక్టర్ గీతల వివాహం భీమవరంలో నవంబరు 22 తేది ఘనంగా జరిగింది.

అనుచరులు అర్ధరాత్రులు కేతిరెడ్డి రాంకోటారెడ్డి వద్దకు వెళ్లి కలసి వస్తున్నారు. దీనితో పాటుగా కావలి వృద్ధ నేత గొట్టిపాటి కొండపనాయుడు మనసులో ఏముందోనని ఆయన అనుచర వర్గం ఆత్రుతలో చూస్తున్నారు. గత కొన్నాళ్లుగా అనారోగ్యంతో బాధ పడుతూ హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్న గొట్టిపాటి, మంత్రివర్గ విస్తరణ సమయంలో స్వయంగా వెళ్లి చంద్రమోహన్‌రెడ్డికి అభినందనలు తెలిపారట. కావలి నుంచి ఈ కార్యక్రమానికి హాజరైన ఏకైక వ్యక్తి గొట్టిపాటి కొండపనాయుడు కావడంతో, ఆయన వర్గీయుల నిర్ణయం కూడా త్వరలో బయట పడనుంది. కొత్త పరిణామాలు కావలి రాజకీయాల్లో అనేక మార్పులు తెచ్చిపెట్టనున్నాయి.

ఎ.ఎన్.ఎంలను వేధిస్తున్న హెల్త్ విజిటర్

ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెల్త్ విజిటర్‌గా పనిచేస్తున్న మారతమ్మ ఎ.ఎన్.ఎం.లను వేధించుకతింటుందట. ఎ.ఎన్.ఎం.లు ప్రజల ఆరోగ్య విషయాలను పక్కనపెట్టి ముందు హెల్త్ విజిటర్ ఇంట్లో పనులన్నీ ప్రతిదినం చేసి రావాలట. ఈమె కోరిన వస్తువులు తెచ్చివ్వాలట. లేకుంటే ఎ.ఎన్.ఎం.లకు అక్రమ సంబంధాలు అంటగడుతూ ఇళ్లకు వుత్తరాలు వ్రాసి కాపురాలు కూలుస్తుందట. ఈమె దెబ్బకు భరించలేక గతంలో పలువురు ఎ.ఎన్.ఎం.లు వేలాది రూపాయలు ఖర్చు పెట్టుకొని ఇక్కడ నుంచి ట్రాన్స్‌ఫర్లు చేయించుకొని వెళ్లిపోయారట. ఎ.ఎన్.ఎం.లచేత స్వంత పనులు చేయిస్తున్న ఈ హెల్త్ విజిటర్‌పై వున్నతాధికారులు చర్యలు తీసుకోవాల్సి వుంది.

మరో రొయ్యలరైతు ఆత్మహత్య

రొయ్యల సాగు చేసే రైతుల ఆత్మహత్యల బాటలో ఇందుకూరుపేట మండలం లేబూరు గ్రామంలో మరో రైతు ఆత్మహత్య చేసుకొన్నాడు. ఈ యేడాది ఇందుకూరుపేట మండలంలో ఇది రెండవ రొయ్యలరైతు ఆత్మహత్య. లేబూరు గ్రామానికి చెందిన చిట్టూరు కోటయ్య (40) తన రెండెకరాల పొలంలో రొయ్యలసాగును రెండేళ్ల క్రితం మొదలుపెట్టాడు. ఈ మధ్య ఇతను వేసిన 40వేల రొయ్యల పిల్లల్లో 30వేల పిల్లలు చనిపోవడం, రొయ్యల ధరలు బాగా పడిపోవడంతో అప్పుల్లో కూరుకపోయాడు. దీంతో దిక్కుతోచక నాలుగు రోజుల క్రితం పురుగుల మందు తాగాడు. నెల్లూరులోని ఒక ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించినా ఫలితం లేకుండా పోయింది. మండలంలో రొయ్యలసాగు చేస్తున్న పలువురు రైతులు సంక్షోభంలో చిక్కుక పోయారు. ప్రభుత్వం రొయ్యల సాగును లాభసాటి వ్యాపారంగా భావిస్తుందే తప్ప వ్యవసాయంగా గుర్తించక పోవడం వల్ల సాగుచేస్తున్న రైతులు పలు కష్టాలు పడుతున్నారు.

సదుపాయాలులేని వెంకటగిరి ఆస్పత్రి

వెంకటగిరి ప్రభుత్వాస్పత్రి భిలా వస్థకు చేరుకొంది. రాజాల కాలంలో పురాతన భవనంలో ప్రారంభించిన ఈ ఆస్పత్రి నేటికి అక్కడే నడుస్తోంది. ఈ ఆస్పత్రిని 1992లో కొత్తగా కట్టిన గోపమహల్ ఆస్పత్రి ప్రాంగణానికి తరలించాలనుకొన్నా కార్యరూపం దాల్చలేదు. ఈ ఆస్పత్రి భవనాలు కూలేందుకు సిద్ధంగా వున్నాయి. ఆస్పత్రిలోని మంచాలు చిలుముపట్టి దుస్థితిలో వున్నాయి. పరుపులు చినిగిపోయాయి. ఎక్స్‌రే ప్లాంట్ పనిచేయడం లేదు. డాక్టర్ల కొరత కూడా వుంది. ఈ ఆస్పత్రిలో సివిల్ సర్జన్, డిప్యూటీ సివిల్ సర్జన్, అసిస్టెంట్ సివిల్ సర్జన్ వుండాలి. కాని ఎం.ఎస్ చదివిన డాక్టర్లు ఈ ఆస్పత్రికి రాను ఇష్టపడడం లేదు. డాక్టర్లు లేక సిబ్బంది గోళ్లు గిల్లుకొంటూ కూర్చొని వుంటున్నారు. అత్యవసర సమయాల్లో శవపరీక్ష చేయను పక్క మండలాల నుంచి డాక్టర్ రావాల్సిన దారుణస్థితి ఇక్కడుంది. ఒక్కోసారి రెండు మూడు రోజుల పాటు కూడా శవాలను పోస్ట్ మార్టం నిర్వహించ లేకపోతున్నారు. ఈ ఆస్పత్రిలో పంటి చికిత్స విభాగం కూడా వుంది. 22 ఏళ్ల నుంచి ఒక్కరే డాక్టర్ ట్రాన్స్‌ఫర్ లేకుండా పనిచేస్తున్నారు. చికిత్స చేసే కుర్చీ దుస్థితి చేరుకోవడంతో ఆయన చికిత్స చేయలేనని చేతులెత్తేస్తున్నారు. ఆస్పత్రికి వచ్చే మందులన్నీ బయట మెడికల్ షాపులకు తరలించేస్తున్నారు. దీని వల్ల బీదబిక్కి జనం కనీస వైద్యాన్ని కూడా పొందలేని స్థితి వెంకటగిరిలో ప్రస్తుతముంది.

జమీన్‌రైతు

తెలుగు వార పత్రిక

అభిమాన పత్రికతో అందుకోండి అద్భుతకానుక

జమీన్‌రైతు చందాదారులందరికీ నూతన సంవత్సర బహుమతి

జమీన్‌రైతు వారపత్రికకు ఇప్పటివరకు వున్న చందాదారులందరికీ, కొత్తగా చందాదారులుగా చేరే వారికి నూతన సంవత్సర కానుకగా ప్లాస్టిక్స్‌లో ప్రఖ్యాతిగాంచిన **అరిస్టో** కంపెనీవారి **సహేలీ జింబో** ట్రావెలింగ్ బాస్కెట్ రూ.120లు ఖరీదు చేసేది అందజేయబోతున్నాం.

2001 డిసెంబర్ 1 తేది నుంచి 2002 మార్చి 31 తేది లోపల చందాదారులుగా చేరే వారందరికీ ఈ కానుక అందుతుంది.

రూ.150ల చందాతో ఏడాదిపాటు జమీన్‌రైతు

రూ. 150/- =



+



అదనంగా అంతే విలువకల్గిన

అరిస్టో కంపెనీవారి సహేలీ జింబో ఉచితం

మీరు చేయవలసిందల్లా ...

- రూ.150లు చెల్లించి జమీన్‌రైతు చందాదారులుగా చేరండి.
- మీకు గాని, మీరు సూచించిన మీ స్నేహితులు, బంధువులకు కాని వారు దేశంలోని ఏ నగరంలో వున్నాసరే వారం వారం జమీన్‌రైతు సరఫరా జరుగుతుంది.
- అదనంగా రూ.120లు విలువ గల అరిస్టో కంపెనీవారి సహేలీ జింబో ట్రావెలింగ్ బాస్కెట్ కానుకగా అందజేయబడుతుంది! అంటే మీరుచెల్లించే చందామొత్తం మీకు తిరిగి వచ్చేస్తుందన్నమాట, పత్రిక ఉచితమని అర్థం!
- 1.12.2001 నుంచి 31.3.2002 మధ్య చందాదారులుగా చేరే కొత్తవారికి, రెన్యువల్ చేసుకొనే పాత చందాదారులకు కూడా కానుకలు అందజేయబడుతాయి.
- తమ బంధువులు, స్నేహితుల కోసం ఒకరు ఎన్ని చందాలైనా చెల్లించవచ్చు. వారందరికీ పత్రిక పంపుతాము. కానుకా అందజేస్తాం! ఇతర నగరాలు, రాష్ట్రాలలో వుండే వారికి పత్రిక పోస్ట్ ఖర్చులు కూడా మేమే భరిస్తాం!
- చందా చెల్లించిన వెంటనే రశీదుతో పాటు కానుక అడిగి తీసుకోండి, ఇతర ప్రాంతాల నుంచి ఎం.ఓ. లేదా డి.డి. ద్వారా చందా పంపేవారు మా కార్యాలయానికి స్వయంగా వచ్చి కానుక స్వీకరించాలి. కానుకను పోస్టులో పంపడం సాధ్యం కాదు. చెక్కుల ద్వారా చందా చెల్లించేవారు బ్యాంకు కమీషన్ రూ.40లు అదనంగా చెల్లించాలి.

సాహసోపేత వాస్తవ వార్తాచిత్రిక

జమీన్‌రైతు పత్రిక

అన్ని రకాల మందులు లభించును

వివేకా మెడికల్స్

పాగతోట, నెల్లూరు

ఫోన్: 327691

'సెల్'లో ఐశ్వర్య లవ్‌గేమ్

ఐశ్వసుందరి, ఐశ్వర్యారాయ్, అభిషేక్‌బచ్చన్ సెల్‌ఫోన్లలో లవ్వాడుకుంటున్నారట. ఐశ్వర్య రాయ్ తనకు దేవుడిచ్చిన గొప్ప స్నేహితురాలని అభిషేక్‌బచ్చన్ చెబుతున్నాడు. వీరిద్దరి స్నేహబంధం సెల్‌ఫోన్ మీద పెనవేసుకొని వుంది. అభిషేక్‌కు ఐశ్వర్యారాయ్ సెల్‌ఫోన్‌లో స్మాల్ మెసేజ్ పంపితే అట్నుంచి అభిషేక్ ఇదే పనిచేస్తున్నాడు. ఇద్దరి మధ్య ఈ మెసేజ్ సందేశాలు గాలితరంగాలలో విస్తృతంగా ప్రయాణిస్తున్నాయి. ఈ సందేశాల మధ్యలో ఎక్కడైనా ప్రణయరాగం వినిపిస్తుందా అని పలువురు ఎదురు చూస్తున్నారు. 'చిత్ర' పరిక్రమ కడా ఎప్పుడూ ఏం జరుగుతుందో ఎవరు చెప్పగలరు?

అన్నీ కలసి వచ్చాయి

తాను ఏం చేసినా అంతా కలసి వచ్చిందని ఫేమ్ హీరోయిన్ ట్వింకిల్ ఖన్నా చెబుతుంది. సినిమాల్లో నటిస్తూ ఖాళీ దొరికినప్పుడు క్యాండిల్స్ చేసేదాన్ని. అది ఇతరులకు నచ్చటంతో దాన్ని అమ్మ (డింపుల్) తన సొంత వ్యాపారంగా వృద్ధి చేసుకొంది. ఇంటీరియల్ డెకొరేషన్‌ను ఇంటి కోసం ప్రారంభిస్తే అదీ మంచి వ్యాపారమయ్యింది. ఇటీవల కాసింత తీరిక దొరికితే నాటకాల్లో సైతం నటిస్తున్నాను. డబ్బుకు డబ్బు పేరుకు పేరు వస్తుంది. అన్నింటిని మించి నేను ఇష్టపడి పెళ్లి చేసుకొన్న అక్షయ్‌కుమార్ బుద్ధిగా నామాట వింటున్నాడు. ఇంతకంటే ఏం కావాలంటుంది ట్వింకిల్.


కొత్త ప్రియుడు దొరికాడు

సునీల్‌దత్ కొత్త వ్యాపారం

తాను సినిమాల్లో పెద్దగా సంపాదించలేదని, వ్యాపార రంగంలోనైనా పదికాలు వెనకేసుకోవాలనే వుద్దేశ్యంతో హీరో సునీల్‌దత్ హోటళ్ల వ్యాపారంలో దిగుతున్నాడు. హోటళ్లంటే హైదరాబాద్‌కు మించిన ప్రదేశం మరొకటి లేదని నిర్ణయించుకొన్న సునీల్ నగరంలో మూడు హోటళ్లు పెడుతున్నాడు. ఈ మూడు హోటళ్లు 'మిస్సిస్' కంపెనీ నేతృత్వంలో నడుస్తాయి. ఈ హోటళ్లలో సాధారణ, మధ్యతరగతి, వున్నత స్థాయి కుటుంబాలకి గాక నటులకు కూడా అందుబాటులో వుంచతానంటున్నాడు.

మళ్లీ కోదండరామిరెడ్డికి అవకాశం

నెల్లూరీయుడు గతంలో అందరూ హీరోలతో హిట్ చిత్రాలు తీసిన దర్శకుడు కోదండరామిరెడ్డికి ఈ మధ్య అవకాశాలు బాగా తగ్గాయి. చాలా రోజుల తర్వాత మోహన్‌బాబు శ్రీలక్ష్మి ప్రసన్న పిక్చర్ పతాకంపై నిర్మిస్తున్న చిత్రానికి కోదండరామిరెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రంలో ముగ్గురు హీరోయిన్ల ఎంపిక జరగాలి. శ్రీకాంత్ కూడా ఈ చిత్రంలో ఒక ముఖ్య భూమిక పోషిస్తున్నాడు. కీరవాణి సంగీతం వహించే ఈ చిత్రానికి మరుధూరి రాజా మాటలు సమకూర్చుతారు.



లిటిల్ గ్యాంగ్ చిత్రంలో కృష్ణ

మనీషాకు పట్టింది ప్రేమనిషా

అభయ్ సినిమాలో మనీషా దేహ ప్రదర్శన చూసిన యువకులు మళ్లీ మళ్లీ ఆసినిమాకు వెళ్లడం ఖాయం. ఈ నేపాలీసుందరి, సిసిల్ యాంధోనీకి ఏమి చూపిందో ఏమోకానీ, మనీషాను చూడకుండా అతను నిముషమైనా వుండలేక పోతున్నాడు. ఇతన్ని చూస్తే మనీషాలో కూడా సిగ్గు మొగ్గలు తొడుగుతుంది. అతనొస్తే చాలు మనీషా మాటింగ్ విషయం మర్చిపోయి అతని వెంట పడుతుందని యూనిట్‌లో సభ్యులు గగ్గోలు పెడుతున్నారు. యూనిట్ సభ్యులు యాంధోనిని ముద్దుగా యాంత్రాక్స్ వస్తున్నాడు అంటున్నారు. కాని ప్రేమలో నిండా మునిగిన మనీషాకు ఇవేమీ పనపడడమే లేదు.

పూర్ణం హీరో కావాలంటే కష్టం!

పాతికేళ్ల క్రితం హీరో కావాలంటే చాలా కష్టపడాల్సి వచ్చేదని సీనియర్ నటుడు చంద్రమోహన్ చెప్పారు. సినిమా ఫీల్డ్‌లో ప్రతిభ చొకబారు వస్తువు అయిపోతుందన్నారు నా మిత్రుడొకరు. ఇది నిజమే అయినా నేను కాదన్నంత మాత్రాన కొత్త నీరు ఆగదు. అయితే జీవనదిలా ప్రవహించాలంటే ఆ నీటిలో శక్తుండాలి. అదే ప్రతిభ. లేకపోతే ఎంత వేగంగా వస్తే అంత వేగంగానూ వెనక్కి వెళ్లిపోయే అవకాశం వుంది. నాకు స్క్రీన్ టెస్ట్‌ను డాక్టర్ సి.నారాయణరెడ్డి, కె.వి. రెడ్డి, నాగిరెడ్డి, జి.ఎన్.రెడ్డి, డి.వి.నరసరాజు, పాలగమ్మి పద్మరాజు, కృష్ణశాస్త్రి వంటి ఉద్దండులు చేశారు. ఇంత మంది పాస్ చేస్తే స్క్రీన్‌పై కొచ్చాను. మరి నేడు ఓవర్‌నైట్ హీరోలయి పోతున్నారు. ఎవరొస్తున్నారో ఎందుకొస్తున్నారో ఎవరికీ తెలీడం లేదు. అప్పట్లో సినీరంగ ప్రవేశం చాలా విలువైందని వివరించారు.

హైదరాబాద్ సినిమా వార్తలు

ప్రేమకథలుతీస్తాంటున్న ఇ.వి.వి.సత్యనారాయణ

చక్కని చిత్రాలు తీయగల సత్తావున్న దర్శకునిగా ఇవివి.సత్యనారాయణకు పేరుంది. ప్రస్తుతం నడుస్తున్న ట్రెండ్ మారందుకొన్నట్లు లేదని ప్రశ్నిస్తే జవాబు చెప్పారు. అసలు దర్శకునిగా కెరీర్‌ను ప్రారంభించింది ప్రేమ కథా చిత్రం ప్రేమఖైదీతో. ఆ తర్వాత వచ్చిన ట్రెండును బట్టి అన్ని వర్గాల ప్రేక్షకుల కోసమని ఫామిలీ సెంటిమెంట్ చిత్రాలు తీస్తూ వచ్చాను. అప్పట్లో ప్రేమకథా చిత్రాలు కూడా ఒక ట్రెండులా వచ్చేవి కావు. మరో చరిత్ర, ముద్దమందారం, ప్రేమసాగరం, నాలుగు స్తంభాలాట, సీతాకోకచిలుక వంటివి అప్పుడప్పుడూ వచ్చినవే. ఇప్పుడు పూర్తిగా యూత్, లవ్ ట్రెండు నడుస్తోంది. కాబట్టి ఈ తరహా చిత్రాలు తీయాలను కొంటున్నాను. ఆ ప్రకారంగానే రెండు కథలు, స్క్రిప్ట్‌లు రెడీ చేసుకొనివున్నట్లు చెప్పుకొచ్చారు.

పాత పద్ధతులే బెటర్

మహిళలు నిత్యం అందంగా కనపడాలని కోరుకొంటారు. నేటి మార్కెట్‌లో అందాన్ని పెంచుకొనేందుకు చాలా సౌందర్య సాధనాలు అందు

కొరవ 11వ పేజీలో

ముద్దు ఇవ్వడం నేరమా?

అందాల పోటీల్లో ముందంజలో నిలిచి బాలీవుడ్ తెరపై అందాలను ఆరబోస్తున్న హైద్రాబాద్ యువతి దియామీర్జా తనపై సినీ పరిశ్రమలో గుసగుసలు వినిపిస్తున్నాయని రుసరుసలాడుతోంది. మగాళ్లయినా ఆడాళ్లయినా నాకు ఆప్తులు, ఆత్మీయులు కనిపిస్తే ఐసయిపోయి కిస్ ఇచ్చేస్తాను. ఆనందంతో కౌగిలించుకుంటాను. ఇంత మాత్రానికే నా శీలాన్ని శంకించడం న్యాయమేనా అంటూ దియామీర్జా వాపోతూంది. సల్మాన్‌ఖాన్, అర్జున్ రాంపాల్‌తో నాకు లేనిపోని సంబంధాలు అంటగడుతున్నారు. వాశుభగ్నాన్, మాధవన్‌తో కూడా నన్ను అంటకట్టారు. ఒక్కరితో అయితే సంబంధం సమంజసమే కానీ, ఇంత మందితో నాకు సంబంధం ఉందని చెప్పడం బాగాలేదని దియా బాధపడి పోయింది. నరదాగా ఉండటం నేరమే అయితే, ఇక నా పరదాలకు పరదాలు దించేస్తాను. సీరియస్‌గా ఉండటం నేర్చుకుంటాను అంటోంది.

2002 నాటికి టాప్ పొజిషన్!

హీరోయిన్ రంభ తెలుగు, తమిళ, మళయాళ, హిందీ భాషల్లో కలిపి ఇప్పటి వరకు 70 సినిమాల్లో నటించింది. ఈ మధ్య రంభ తన దృష్టినంతా హిందీ చిత్రాల మీద కేంద్రీకరించింది. ప్రస్తుతం ముంబాయికి షిఫ్ట్ అయినంత మాత్రాన శాశ్వతంగా దక్షిణాదికి వదిలేసుకొన్నట్లు కాదని, కాకపోతే తన

దియా మీర్జాకు సందేహం

కొరవ 11వ పేజీలో



లేపాక్షి హస్తకళలు, చేనేతలు
ప్రదర్శన మరియు అమ్మకములు
(అం.ప్ర. హస్తకళలు అభివృద్ధి సంస్థ, హైదరాబాదు)

5.12.2001 నుండి 19.12.2001 తేది వరకు (ఆదివారం కూడా ప్రదర్శన కలదు)
సమయం : ఉదయం 10 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు ● స్థలం : ఇందిరాభవన్, నెల్లూరు
హస్తకళలు : కొండపల్లి, ఏటికొప్పాక, కొయ్యబొమ్మలు, బ్లాక్‌మెటల్, వెండి మరియు ఇత్తడి వస్తువులు. ● లెదర్ వస్తువులు, లేసుతో చేసిన వస్తువులు. ● విగ్నల్ పెయింటింగ్స్, స్వదేశీ, రుద్రాక్షమాలలు, అగరబత్తులు ఇంకా అనేక రకములు ఈ ప్రదర్శనలో కలవు.
చేనేత చీరలు : పోచంపల్లి సిల్క్, గద్వాల్ జరీ చీరలు నారాయణపేట, గుంటూరు, చీరాల, వెంకటగిరి, కాటన్ ప్రింటెడ్ చీరలు ● పోచంపల్లి, కలంకారి, బ్లౌజు చేనేత దుస్తులు, అద్దకపు, ఖాదీ వస్త్రములు మొదలగునవి. ● ఈ ప్రదర్శనలోని వస్తువులు ఉత్పత్తిదారులచే నేరుగా అమ్మబడును.
10% నుండి 20% డిస్కౌంట్ కలదు
(శ్రీమతి) డా. జి.వి. హేమలతాదేవి, I.R.S., ఎస్సి మేనేజింగ్ డైరక్టర్



నూతన ప్రారంభం



డా. వేమిరెడ్డి సురేష్‌రెడ్డి
M.B.B.S., D.Diab (Croatia)
Ph: 321921

నూతన సాంకేతిక పద్ధతులతో,
అత్యాధునిక పరికరాలతో,
సింహపురి నడిబొడ్డున

మోడరన్ డయాబిటిస్ సెంటర్
సండేమార్కెట్ ప్రక్కన, గాంధీనగర్, నెల్లూరు
నందు ప్రారంభించబడింది.
సంప్రదించువేళలు : ఉ. 7.30 నుండి 2 గం.ల వరకు, సా. 5 నుండి 8 గం.ల వరకు

వారఫలాలు

8.12.2001తేది నుండి 14.12.2001తేది వరకు వృషభంలో కవి, మిథునంలో గురు, రాహువులు, వృశ్చికంలో రవి, బుధ, శుక్రులు, ధనుస్సులో కేతువు; 11తేది ధనుస్సులో బుధుడు, కుంభంలో కుజుడు, సింహ, కన్య, తులలోను చంద్రుడు.

మేషం

(అశ్వని, భరణి, కృత్తిక 1పాదం)

ఇంటా బయట ఖర్చుల భారం పెరుగుతుంది. వృత్తి, వ్యాపార, వ్యవసాయ రంగాల వారికి ఆదాయం సరిగా ఉండదు. ఆర్థికస్థితి కూడా సరిగా ఉండదు. కుటుంబ ఆత్మీయులకు అనారోగ్యబాధ ఉంటుంది. బంధుమిత్రులకు కొద్ది మనస్పర్థలుంటాయి. పనులు జరగడంలో జాప్యం వుంటుంది. ఇంటి రిపేర్లు, వస్తు నష్టం, అనుకోని ప్రయాణాలుంటాయి. రాజకీయ వర్గాలకు పోటి బాగుంటుంది. ఉద్యోగార్థులకు కొంత కాలం నిరాశ ఉంటుంది.

వృషభం

(కృత్తిక 2,3,4పాదాలు, రోహిణి, మృగశిర 1,2పాదాలు)

ఆర్థిక పరిస్థితి సామాన్యంగా ఉంటుంది. ఆశించినంత ఆదాయం వుండదు. పనులు నిదానంగా అనుకూలంగా సాగుతాయి. ఆరోగ్యం మాత్రం సరిగా ఉండదు. బంధు మిత్రుల సలహాలతో పనులు సాగించండి. రాజకీయ పలుకుబడి, సాంస్కృతిక వర్గాలకు ప్రోద్బలం బాగుంటుంది. అధికార వర్గాల సహకారం, తోడ్పాటు బాగుండి, ఉద్యోగులకు విధి నిర్వహణ సులువు అవుతుంది.

మిథునం

(మృగశిర 3,4పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1,2,3 పాదాలు)

కుటుంబ సభ్యులకు గాని, ముఖ్య బంధువులకుగాని అనారోగ్యం ఏర్పడవచ్చును. ఆర్థికస్థితి, ఆదాయం సామాన్యంగా ఉంటుంది. అనుకున్న పనులు అనుకూలంగా నిదానంగా సాగుతాయి. రావలసిన బాకీలు కొద్దిగా లభిస్తాయి. రుణ సహకార్యాలు పొందుతారు. ఉద్యోగార్థులకు అవకాశాలు వస్తాయి.

కర్కాటకం

(పునర్వసు 4పాదం, పుష్య, ఆశ్లేషలు)

చేస్తున్న పనులందు జాప్యం కలుగుతుంది. వస్తు వాహన నష్టాలు రిపేర్లు రావచ్చును. ఆదాయం కూడ సరిగా వుండదు. కొద్దిగానో గొప్పగానో రుణ బాధ వుంటుంది. ఆస్తులపై రాబడి యందు చిక్కులుంటాయి. స్థానమార్పు గాని, గృహమార్పుగాని జరపాలనే ప్రయత్నాలుంటాయి. వ్యవహారాలలో సన్నిహితుల వల్ల సమస్యలు రావచ్చు. దూర ప్రయాణాలుంటాయి.

సింహం

(మఖ, పుబ్బ, ఉత్తర 1వపాదం)

ఆర్థికపరిస్థితి బాగుంటుంది. ఆదాయం ఆశించనంతగా రాకపోయినా ఫరవాలేదు. రావలసిన బాకీలు కొంత మేరకు లభిస్తాయి. వ్యవహారాలు రాజీకి వస్తాయి. విలువైన వస్తువులు కొనే ప్రయత్నాలు, చరస్థిరాస్తుల క్రయవిక్రయాలకు, పెట్టుబడులకు మంచి అవకాశాలు వస్తాయి. ఉద్యోగులకు గుర్తింపు, అధికారుల సహకారం బాగుంటుంది.

కన్య

(ఉత్తర 2,3,4పాదాలు, హస్త, చిత్త 1,2పాదాలు)

కొంత రుణబాధలు తగ్గుతాయి. అనుకున్న పనులు సాఫీగా సాగుతాయి. చిన్న చిన్న కుటుంబ విభేదాలు, బయట వ్యవహారాలు సర్దుకుంటాయి. వస్తు నష్టం కూడా జరగవచ్చును. విద్యాప్రగతి బాగుంటుంది. వ్యవసాయ, వ్యాపార లభ్ధి ఆశాజనకంగా వుంటుంది. శుభవార్తలు వారాంతంలో వింటారు. పెట్టుబడులు, తోటల మీద ఆదాయం ఉంటుంది. దూర ప్రయాణాలుంటాయి. రాజకీయ ప్రాబల్యం పెరుగుతుంది. అప్పుడప్పుడు మనస్తిమితం ఉండక వత్తిడికి లోనవుతారు.

పంచాంగం

డిసెంబర్ 8 నుండి శుక్ల పౌర్ణమి ప్రారంభం. ముహూర్తాలు లేవు.

డిసెంబర్ తిథులు

కార్తీక బహుళ

తేది8శని అష్టమిప 1.10గం.వ
తేది9ఆది నవమి ఉ 10.58గం.వ
తేది10సోమ దశమి ఉ 8.45గం.వ
తేది11మంగళ ఏకాదశి ఉ6.40గం.వ
ద్వాదశి రా 4.50గం.వ
తేది12బుధ త్రయోదశి రా3.20గం.వ
తేది13గురు చతుర్దశి రా2.25గం.వ
తేది14శుక్ర అమావాస్య రా1.50గం.వ

స్వయంపాకుల శ్రీనివాసులు, ఎం.ఎ.

తుల

(చిత్ర 3,4పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3పాదాలు)

వృత్తి, వ్యవసాయ పారిశ్రామిక రంగాలలో ఆదాయం బాగుండి ఆర్థికస్థితి బాగుంటుంది. వ్యాపార రంగాల వారికి సామాన్యంగా ఉంటుంది. కుటుంబ సభ్యులకు కొద్ది అనారోగ్య బాధలుంటాయి. పనులు మాత్రం నిదానంగా జరుగుతాయి. అధికార వర్గాలతో సఖ్యత బాగుంటుంది. రాజకీయ ప్రాబల్యం పెంచుకొనాలంటే ఆటంకాలు ఉంటాయి. విద్యాప్రగతి బాగుంటుంది. అప్పుడప్పుడు మానసికాందోళన ఉంటుంది. ఆస్తి వ్యవహారాలు, న్యాయపరమైన వ్యవహారాలను వాయిదావేస్తేనే మంచిది.

వృశ్చికం

(విశాఖ 4పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

అనుకున్న పనులు సరిగా జరుగక బాధ పడతారు. ఆర్థికస్థితిగాని, ఆదాయంగాని సరిగా ఉండదు. అవసరాలకు అప్పులు చేయక తప్పదు. ఆస్తి వ్యవహారాలు, క్రయవిక్రయాలు విలబడిపోవచ్చును. అనవసర వ్యవహారాలలో తలదూర్చి ఇబ్బందిపడే అవకాశాలున్నాయి. విద్యార్థులకు ప్రగతి సామాన్యం. రాజకీయవర్గాలకు మంచి పలుకుబడి ప్రాబల్యం లభిస్తుంది. శుభకార్య నిర్ణయాలు పెండింగ్‌లో పడతాయి.

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1పాదం)

పనులు కొంత తీరుతాయి. రావలసిన బాకీలు కొంత వరకు అందుతాయి. ఆర్థికరంగంలో ఆదాయం బాగుంటుంది. వ్యవహారాలు కొంత కుదుట పడతాయి. వ్యవసాయ రంగంలో వారికి, రాజకీయ వర్గాల వారికి ఇబ్బందులుండి కష్టపడతారు. శ్వాసకోశ, శిరస్సంబంధిత రుగ్మతలు రావచ్చును. బంధు ముఖ్యుల అనారోగ్య వార్తలు తెలుస్తాయి. కుటుంబ విభేదాలు కొద్దిగా వుంటాయి. నూతన వస్తువులు కొనడం, దూర ప్రయాణాలు జరగవచ్చును. అధికార వర్గాల వల్ల ఉద్యోగులపై వత్తిడి పెరుగుతుంది.

మకరం

(ఉత్తరాషాఢ 2,3,4పాదాలు, శ్రవణ, ధనిష్ట 1,2పాదాలు)

ఆర్థిక పరిస్థితి సరిగా ఉండదు. ఆదాయం తగ్గవచ్చును. వ్యాపార వర్గాలు, అధికారపరమైన, లావాదేవీల పరమైన ఇబ్బందులు పడతారు. బంధువర్గ అనారోగ్య వార్తలు వింటారు. అనవసర మైన అదనపు ఖర్చులుంటాయి. అనుకున్న పనులు జరగడంలో అలస్యం ఉంటుంది. కొద్దిగా అప్పు చేయవలసి రావచ్చును. వారాంతంలో ఆరోగ్యం కూడ సరిగా ఉండదు. రాజకీయ వర్గాలకు ప్రాముఖ్యత పలుకుబడి పెరుగుతుంది. కుటుంబ సౌఖ్యం బాగుంటుంది.

కుంభం

(ధనిష్ట 3,4పాదాలు, శతభిష, పూర్వాభాద్ర 1,2,3పాదాలు)

ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం. వృత్తి, వ్యాపార, వ్యవసాయ, పారిశ్రామిక రంగాలలో ఆదాయం బాగుంటుంది. ఆర్థికస్థితి బాగుంటుంది. పనులలో జాప్యం జరిగినా చివరకు నెరవేరుతాయి. ఉద్యోగులకు స్థానమార్పు, అధికారుల సహకారం బాగుంటుంది. ఉద్యోగార్థులకు అవకాశాలు లభిస్తాయి. విద్యార్థులకు ప్రగతి బాగుంటుంది.

మీనం

(పూర్వాభాద్ర 4పాదం, ఉత్తరాభాద్ర, రేవతి)

ఆర్థికస్థితి బాగుంటుంది. ఆదాయం సంతృప్తికరంగానే ఉంటుంది. ఖర్చులు కొన్ని అనవసరంగా పైనబడగలవు. కుటుంబ విభేదాలు తలెత్తవచ్చు. ఆరోగ్య లోపం ఉంటుంది జాగ్రత్తపడాలి. జరుగుతున్న పనులలో ఆలస్యం ఉంటుంది. వ్యాపార విస్తరణకు, పెట్టుబడి రంగాలలో అవకాశాలు లభిస్తాయి. ఉద్యోగులకు విధి నిర్వహణలో గుర్తింపు, అధికారులతో స్నేహ సంబంధాలు ఏర్పడతాయి. విద్యాప్రగతి బాగుంటుంది. వస్తు, వాహన నష్టం జరగవచ్చును. అప్పుడప్పుడు అనవసర వత్తిడి ఉంటుంది.

జనవాణి

3వ పేజీ కొరవ

కరరెడ్డి రాజకీయాల్లోకి వచ్చి ప్రజా సంక్షేమానికి వినియోగించిన డబ్బును దేవాలయాలకు, ధార్మిక సంస్థలకిచ్చినా బాగుండేదనిపిస్తోంది.

నెల్లూరు — టి.వి.నారాయణ

రోడ్లను గూర్చి పట్టించుకోండి

నెల్లూరు టౌన్‌లోని చాలా ముఖ్య కూడళ్లలో రోడ్లు ఇటీవల వర్షాలకు ధ్వంసమైపోయాయి. జిల్లా పరిషత్ నుంచి కలెక్టరేట్ వరకు, పెద్దబజారు - చిన్నబజారు, రంగనాయకులపేట, లీలామహల్, విజయమహల్ గేటు సెంటర్ రోడ్లలో పాదచారులు కూడా నడవలేని పరిస్థితి నేడుంది. టౌన్‌లో నుంచి పోగే జాతీయ రహదారి, టౌన్ బయట వుండే మినీబైపాస్‌రోడ్డు, పెన్నాబ్రిడ్జిపై రోడ్డు అధ్వాన్నంగా వున్నాయి. నామకరంగా రోడ్ల నిర్మాణపు పనులు చేపట్టడం వల్ల టౌన్‌లో చాలా సిమెంటు రోడ్లు దెబ్బతిని పోయివున్నాయి. రోడ్ల మరమ్మత్తులకు జిల్లా కొత్త మంత్రి నిధులు మంజూరు చేయిస్తే బాగుంటుంది.

నెల్లూరు — కె. కిరణ్

పద్ధతి బాగోలేదు

పాలనాపరంగా సమర్థుడనుకొన్న వ్యక్తిని మంత్రి పదవిలో నియమించడం ప్రధాని విధి. ఈ వ్యవహారంలో ప్రధాని ఎవరో సూచించిన విధంగా నడుచుకోవాల్సిన అవసరం లేదు. తెహల్కా వెల్లడించిన రక్షణ కుంభకోణానికి సంబంధించిన వ్యవహారంలో తాలుత ఆరోపణలపై దర్యాప్తుకు వీలు కల్పిస్తూ జార్జిఫెర్నాండెజ్ రాజీనామాచేసి, తన చిత్తశుద్ధిని నిరూపించుకొన్నారు. అయితే ఆ తర్వాత ఫెర్నాండెజ్‌పై వచ్చిన ఆరోపణలు, ఆరోపణలు మాత్రమేనని తేలింది. దీంతో ప్రధాని తిరిగి ఆయన్ను క్యాబినెట్‌లోకి తీసుకొన్నారు. ఇందులో తప్పు పట్టాల్సిన విషయమేమీ లేదు. కాని ప్రతిపక్షాలు ఈ వ్యవహారంలో అనవసర ఆగం చేస్తూ, ఫెర్నాండెజ్‌ను ప్రశ్నలు కూడా అడగమని ప్రకటించడం పద్ధతిగా లేదు.

నెల్లూరు — వి.సుదర్శన్

కరెంటు బిల్లుల చెల్లింపుకు అవకాశాలు

కరెంటు బిల్లులు కట్టేవారి బాధలు వర్ణనాతీతంగా వున్నాయి. క్యూలలో గంటల తరబడి నిలబడి కట్టాల్సి వస్తోంది. నవాబుపేట బివిఎన్ స్కూల్, దర్గామిట్టలోని విద్యుత్ భవన్ వద్ద బిల్లులు కట్టను ఎండలో, వానలో క్యూలలో నిలబడి అవస్థపడాల్సి వస్తోంది. ఉద్యోగస్తులకు కరెంటు బిల్లులు కట్టడం మహాయాతనగా తయారయ్యింది. టెలికాం శాఖ టెలిఫోన్ బిల్లులు కట్టడానికి సదుపాయాలను విస్తరించింది. టెలిఫోన్ల కంటే ఎక్కువ కనెక్షన్లు వున్న విద్యుత్ శాఖ కరెంటు బిల్లులు కట్టేందుకు మరికొన్ని కేంద్రాలు 24 గంటలపాటు తెరచి వుంచితే బాగుంటుంది.

నెల్లూరు — ఎం.శ్రీనివాసరావు

చీటీ పాటలను నియంత్రించాలి

నెల్లూరు టౌన్‌లో ప్రతివీధిలో చీటిపాటల జోరు ఎక్కువగా వుంది. చీటిపాటలు నిర్వహించే వారిలో ఎక్కువ మంది మహిళలే. ఈ నిర్వాహకులు చివరలో ఇవ్వాల్సిన చీటి మొత్తాన్ని అమాయకులకు ఎగనామం పెట్టడం, వారు తగాదా పడడం సర్వసాధారణమై పోయింది. ఆడవారితో మొదలైన ఈ తగాదాలు మగవారికి ప్రాకుతున్నాయి. గతవారం జమీన్‌రైతులో 80లక్షలకు చీటీల డబ్బు ఎగ్గొట్టిన ప్రబుద్ధుడి గూర్చి వ్రాశారు. పొదలకూరురోడ్డులో, మూలపేటలో ముగ్గురు ఇలానే చేశారు. ప్రభుత్వం చీటీ పాటలను నియంత్రించే చట్టాలు తేవాలి. పోలీసులు వీరిని అదుపులోకి తీసుకొని చట్టం ముందు నిలబెట్టేలా చేయాలి. మహిళలు వేరేవిధంగా పొదుపు చేసే మార్గాలు యోచిస్తే బాగుంటుంది.

నెల్లూరు — కె.విజయ

50 ఏళ్లక్రితం

5వ పేజీ కొరవ

పార్లమెంటు కాంగ్రెసు అభ్యర్థి రాఘవయ్య ఈ రెండు - మూడు రోజులలో నెల్లూరు తాలూకాలోని దాదాపు 30 గ్రామాలను సందర్శించారు. ప్రతి కడప తొక్కి ప్రచారం చేశారు. ఎక్కడ కుపోయినా సహాయము జేసేవారే కనపడ్డారు.

* * *

చందన వార్షికోత్సవ
మహా గ్రాండ్ ఆఫర్
తగింపు ధరల పండుగ + కానుకల బొనాంజా
రూ.500 కొనుగోలుపై
రూ.1000 కొనుగోలుపై
ఆకర్షణీయమైన గిఫ్ట్ వెండినాణెం
మీ మిత్రులకందని అతితక్కువ ధరలు, క్వాలిటీ వెరైటీలతో మిమ్ములను ఆశ్చర్యపరిచే అత్యాధునిక డిజైన్లతో మార్కెట్‌లో వేరెవ్వరూ ఇవ్వలేని మహాగ్రాండ్ ఆఫర్ తగ్గింపు ధరల పండుగ. కేవలం చందనలో మాత్రమే.
ఈ అవకాశం 8వ తేది వరకు మాత్రమే...
చందన బ్రదర్స్
మెగాగ్రాండ్ టెక్స్‌టైల్ షోరూం
ALL BANK CARDS ACCEPTED

నెల్లూరు సంగతులు

4వ పేజీ కొరవ

కూడా బహిరంగంగా ప్రజలు సంచరించే ప్రదేశాలైన పోలీస్ స్టేషన్లు, ఆఫీసుల్లో ధూమపానం చేస్తున్నారు. కాని సామాన్యులపై మాత్రం తమ పవర్ చూపుతున్నారు. ముందు పోలీసు అధికారులు తమ ధోరణి మార్చుకొని ఆ తర్వాత ఈ చట్టాన్ని అమలు పరిస్తే బాగుంటుందేమో?

డాక్టర్ జగదీష్‌కు జాతీయ పురస్కారం

శాస్త్ర, సాంకేతిక రంగాల్లో వివిధ పరిశోధనలు చేసి ఇప్పటికే పలు జాతీయ అంతర్జాతీయ అవార్డులు పొందిన నెల్లూరు శాస్త్రవేత్త డాక్టర్ జగదీష్‌కు మరో అవార్డు లభించింది. నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ నిర్వహించిన ప్రథమ జాతీయ అవార్డుల పురస్కార కార్యక్రమం నిర్వహించింది. దీనిలో విద్యుత్ ఆదా విభాగంలో డాక్టర్ జగదీష్ రూపొందించిన వ్యవసాయ పంపుసెట్లలో విద్యుత్ ఆదాచేసే పరికరానికి లభించింది. ఢిల్లీలోని ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో నవంబరు 29న జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో సి.ఎస్.ఐ.ఆర్. డైరక్టర్ జనరల్ డాక్టర్ ఆర్.ఎ. మషేల్కర్ బహూకరించారు. డాక్టర్ జగదీష్‌ను సంప్రదించి నెల్లూరు రైతులు కూడా విద్యుత్‌ను ఆదాచేసే పరికరాన్ని వాడుకొంటే బాగుంటుంది.

సవాల్

4వ పేజీ కొరవ

వస్తుందంటూ ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీకి హాని చేసేవారిని ఎవరినైనా నల్లుల్లా నలిపేస్తానంటూ హెచ్చరించారు. తన ప్రసంగంలో నగం సమయం అసమ్మతి ఎమ్మెల్యేలను ప్రత్యక్షంగానో, పరోక్షంగానో విమర్శలు,. హెచ్చరికలు, బెదరింపులతో కొనసాగించారు. దీన్ని బట్టి సోమిరెడ్డి కూడా ఆదాల వర్గంతో కయ్యానికే సిద్ధమయ్యాడని, వీరి మధ్య రాజకీయ వియ్యం ఇక సాధ్యం కాదని తేలిపోయింది.

మనీషా

9వ పేజీ కొరవ

బాటులో వున్నాయి. కాని వీటన్నింటి కన్నా పాత పద్ధతులు పాటించడం వల్ల అందం రెట్టింపు అవుతుందని హీరోయిన్ రాశి చెబుతోంది. మీగడ, స్వచ్ఛమైన కనగపిండి కలిపి ముఖానికి రాస్తే ఎండిపోకుండా ముఖం అందంగా వుంటుందట. తేనెను ముఖానికి వ్రాసుకొని పదిహేను నిమిషాల తర్వాత దూదితో తుడిచి, గోరువెచ్చని నీళ్లతో కడిగితే ముఖం కళకళలాడుతుందట. ఆపిల్ పళ్లను నన్నగా తరిగి, ముఖంపై పెట్టుకొని పదిహేను నిమిషాల తర్వాత ముఖం కడుక్కొంటే ఆకర్షణీయంగా వుంటుందంటుంది. గంధం, పసుపు సమపాళ్లలో తీసుకొని పేస్ట్‌లా చేసి పెరుగువేసి కలపండి. ముఖానికి వ్రాసుకొని ఆరిన తర్వాత చల్లని నీటితో బాగా కడిగేసుకొంటే ముఖంలో మెరుపు వస్తుందని రాశి చెబుతోంది. ఓపిక కున్న వారు పాటించి చూడొచ్చు.

అధికార్లు

4వ పేజీ కొరవ

రోడ్లకు పడిన గుంటలు పూడ్చేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి సలహా యిచ్చారు. జిల్లాలో వివిధ శాఖలకు సంబంధించిన పథకాలు చేపట్టేందుకు రావలసిన నిధులను రాబట్టేందుకు ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నట్లు కలెక్టర్ అనంత రాము చెప్పారు. జెసి రావత్, జడ్పీ సిఇఓ వెంకటేశ్వర్లు, వివిధ శాఖాధికార్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

సినిమా

4వ పేజీ కొరవ

దృష్టిని తాత్కాలికంగా బాలీవుడ్‌పై కేంద్రీకరించినట్లు చెప్పింది. 2002 నాటికి తాను టాప్ పొజిషన్‌కు చేరుకోగలనని ధీమాను వ్యక్తం చేసింది.

సుఖాంతం

2వ పేజీ కొరవ

తొందరపడి తీర్మానం వ్రాసి ఇవ్వడం వెనుక కమిటీ స్వలాభం వుందన్న మా అభిప్రాయాన్ని జి.వి.రెడ్డి గారి ప్రకటన బలపరుస్తున్నదే తప్ప, అనుమానాలు నివృత్తి చేయడం లేదు.

తన ప్రకటన చివర జమీన్‌రైతుపై నిందలు కూడా వేసారాయన. అదీ కమిటీ కార్యదర్శి హోదాలోనే. ఆయనపై మాకెటో వ్యక్తిగత ద్వేషం వుందని, ఈ కమిటీలో జమీన్‌రైతు కుటుంబీకులకు స్థానం లేకుండా చేశారన్న దుగ్ధతో వ్రాస్తున్నామని రక రకాల ప్రచారాలు చేస్తున్నారు జి.వి.రెడ్డి గారు. పూర్తిగా సంకుచిత ఆలోచనా ధోరణిలో చేస్తున్న ప్రచారాలివి. ఆయన కమిటీ అధ్యక్షుడైంది 1994లో కొత్త కాలేజీ పెట్టింది 1995లో; నిజంగా ఆ స్కూల్ కమిటీ పట్ల మాకు స్వంత అభిప్రాయాలు వున్నా, జె.వి.రెడ్డి పట్ల వ్యక్తిగత ద్వేషం వున్నా ఆరేడు సంవత్సరాలు ఎందుకు మౌనం వహిస్తాము? పైగా స్కూల్ కమిటీలోకి జి.వి.కె.రెడ్డి గారిని ఆహ్వానించిన సందర్భంలో జమీన్‌రైతు జె.వి. రెడ్డి గారిని అభినందిస్తూ పెద్ద వార్త ప్రచురించింది. ఆ విషయం మర్చిపోయినట్లున్నారాయన.

కళ్యాణ మండప నిర్మాణానికి సబ్‌లీజు ఇవ్వడం, జివికె ట్రస్టుకు లీజు ఇవ్వడంలో మా వార్తలు టౌన్ ప్రజల అభిప్రాయాలను వ్యక్తం చేయడానికి తప్ప, మా స్వంత రాగద్వేషాలు వెల్లడించడానికి కాదు. అటువంటి తప్పుడు సందేహాలు వుంటే మానుకోమని మనవి.

కేవలం జమీన్‌రైతు వార్తలతో ఇది ఇంత పెద్ద వివాదంగా మారిందను కోవడం భ్రమ. మా పత్రికలో ఇటువంటి అంశాలు ప్రతి వారం ఏదో ఒకటి వస్తూనే వుంటాయి. చదివి ప్రక్కన పారేయడం తప్ప వాటిపై స్పందనే వుండదు. ఈ సమస్య కమిటీని జరూరులో పెట్టి వివాదంగా మారడానికి కారకులు - ధార్వర్డ్ అకౌంటెంట్ అమంచర్ల శంకరనారాయణ, కాంగ్రెస్ నాయకుడు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి. పత్రికలో ఈ సమాచారం వెల్లడి కాగానే వీరిద్దరు దీనిపై లొల్లిని మేధావి వర్గాలను సమీకృతం చేశారు; అందరి అభిప్రాయాలు సేకరించారు; వీరి ప్రయత్నానికి ఆకర్షితులైన అభ్యుదయ వేదిక మాజీ కార్యదర్శి దేవరాజులు, జన విజ్ఞాన వేదిక నిర్వాహకుడు డాక్టర్ విజయకుమార్ తదితరులు దీనికి ఒక ఉద్యమ రూపం కల్పించారు. గండవరపు సీతారామిరెడ్డి, అభ్యుదయ వేదిక దశరథ రామయ్య, విద్యావేత్త ఆచార్య ఆదిత్య, రక్తదాత తిక్కవరపు సుకుమార్‌రెడ్డి, న్యాయవాది అరిగెల నాగేంద్రప్రసాద్ వంటి స్వచ్ఛంద సేవకులు ముందుకు వచ్చి సహకారం అందించారు. వీరి ప్రయత్నంతోనే ఈ సమస్య ప్రజల దృష్టికి వెళ్లిందనడం నిజం. ప్రజల శ్రేయస్సుకు సంబంధించిన వ్యవహారాలలో సామాజిక స్పృహతో స్పందించే మేధావి వర్గాలు నెల్లూరులో ఇంకా బ్రతికే వున్నాయని నిరూపించిన వీరందరికి మా అభినందనలు.

* * *

శ్రీ వసుంధర కాటన్ ప్రింట్స్

ఎగ్జిబిషన్ కమ్ సేల్

స్థలం: టౌన్‌హాల్, నెల్లూరు

ఈ ప్రదర్శనలో కాటన్ డిజైన్, పాచ్‌వర్క్ శారీస్, డ్రస్ మెటీరియల్స్ మొ. అమ్మబడును.

డిసెంబర్ 11, 12, 13 తేదీలలో

Contact : Cell : 98490 36836

అభినందన సుమమాల!



శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు
ముఖ్యమంత్రి



శ్రీ ఎల్లసిరి శ్రీనివాసులురెడ్డి
జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు

ప్రజాసమస్యలపై అవగాహన, జిల్లా అభివృద్ధిపై నిరంతర తపన

శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి గారికి

సహజ కుండలాలు. నీతి, నిజాయితీలకు నిలువుటద్దం, పార్టీపట్ల భక్తి విశ్వాసం, కార్యకర్తల పట్ల అనురాగంతో ముఖ్యమంత్రికి అభిమానపాత్రుడుగా రాష్ట్ర సమాచార శాఖామంత్రిగా పదవీ ప్రమాణస్వీకారం **మా హృదయపూర్వక అభినందనలు.**



శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి
సమాచార శాఖా మంత్రి



ఆర్.ఎన్.ప్రసాద్‌నాయుడు
అనిల్ ఇంజనీర్స్ & కాంట్రాక్టర్స్
అనిల్ అక్వా ఫామ్స్, నెల్లూరు.

వెంకటేష్
బాలాజీ బార్ & రెస్టారెంట్,
అయ్యప్పగుడి సెంటర్, నెల్లూరు.



editor@zaminryot.com" e-mail :

Registered : RN 1156 / 57 No. Plg. / RNP / 52 / 8 / 2000

నేత దొరక్క

మొదటి పేజీ తరువ

దరిని ఒక వేదిక మీదకు చేర్చి, మిగతా జిల్లాలలో అసమ్మతి తీరు గమనించి, తదనుగుణంగా, స్పష్టమైన కార్యక్రమాలు చెపితే తప్ప చంద్రబాబు లొంగి రాడని అర్థం చేసుకుని, ఈ మూడు జిల్లాలలో అసమ్మతి వాదులతో సంప్రదింపులు చేస్తున్నాడాయన.

పశ్చిమంలోనూ అసమ్మతి పొద్దుపొడుపు

తెలుగుదేశానికి కంచుకోట వంటి పశ్చిమ గోదావరి జిల్లాలోను అసమ్మతి సూర్యుడు ఉదయిస్తున్నాడు. ఎర్రా నారాయణ స్వామి, కలిదిండి రామ చంద్రరాజు, గారపాటి సాంబశివరావు ఈ సూర్యోదయానికి ప్రేరకులు. ముగ్గురూ మంత్రిత్వాలు ఆశించారు; కాని ఒక్కరికీ అవకాశం దక్కలేదు. నారాయణస్వామి టిడిపిలో చాలా సీనియర్ నేత. జిల్లాలో పార్టీ వునికి కాపాడడంలో ఈ నేతల ప్రయత్నం చాలా వుంది. తమ చేత పని చేయించుకోవడం తప్ప, తమ ఆశలు తీర్చే ఆలోచన చంద్రబాబులో లేదన్న నిజం ఇన్నాళ్లకు బోధపడింది వీరికి. అందరికి మంత్రిత్వాలు ఇవ్వడం సాధ్యం కాకపోయినా, ఎల్ల కాలం ఇట్లా నోరు వెళ్లబెట్టి చూడడం తప్ప తమకు వేరే గత్యంతరం లేదన్న నిజాన్ని జీర్ణించుకోలేక పోతున్నారు.

తెలంగాణాలో తారుమారు

తెలంగాణా జిల్లాలలో పరిస్థితి మరీ ఉద్రిక్తంగా వుంది. అదిలాబాద్, నిజామాబాద్, వరంగల్ జిల్లాల ఎమ్మెల్యేలు తాడో పేడో తేల్చుకోవడానికి తెగింపుకు వచ్చేశారు. వీరి సమస్యలు రెండు - పుంజుకుంటున్న ప్రత్యేక తెలంగాణా వుద్యమం అందులో మొదటిది; నక్సలైట్ల బెడద రెండవది. టిఆర్ఎస్ చంద్రశేఖరరావు, బిజెపి నరేంద్రలిద్దరూ ప్రత్యేక తెలంగాణా నినాదాలతో ముందుకు దూసుకపోతున్నారు. జనం వారిని ఆసక్తిగా గమనిస్తున్నారు. ఉద్యమం అణచివేతకు ప్రభుత్వపరంగా కాని, పార్టి పరంగా కాని ఎటువంటి ప్రయత్నం జరగడం లేదు. ప్రస్తుత మంత్రులకు ఆ సంగతే పట్టడం లేదు. మొన్నటి జిప ఎన్నికల లోనే కరీంనగర్, వరంగల్, నిజామాబాద్‌లలో టిడిపి దావు దెబ్బ తిన్నది. ఇదే నిర్లక్ష్యంతో నడిస్తే రేపటి అసెంబ్లీ ఎన్నికల నాటికి టిడిపి జెండా ఎగరవేస్తే గ్రామాలలో తన్నులు తప్పక పోవచ్చు నన్న అభిప్రాయం వుంది రాజకీయ వాదులలో. అటు పార్టికి భవిష్యత్తు కన్పించక, ఇటు ముఖ్యమంత్రి దగ్గర తమకు సరైన గుర్తింపు రాక ఎందు కుండాలి ఈ పార్టీలో అన్న ప్రశ్న వేసుకుంటున్నారు అధిక భాగం తెలంగాణా ఎమ్మెల్యేలు.

నక్సలైట్ల సమస్య వీరిని మరీ బాధిస్తున్నది. పోలీసు అధికారులు పరపటి ఎన్‌కౌంటర్లు చేసుకుంటూ పోతున్నారు. ఈ హత్యాకాండ వల్ల సమస్య తగ్గు ముఖం పట్టక పోగా తీవ్రమౌతున్నది. ప్రభుత్వాన్ని దెబ్బ తీయాలనే లక్ష్యంతో నక్సలైట్లు ఎమ్మెల్యేల మీద కన్నేశారు. దొరికితే ప్రాణాలతో వదిలే అవకాశమే లేదు.

కొరవ 7వ పేజీలో

మా మిత్రుడు

డా॥ వేమిరెడ్డి సురేష్‌రెడ్డి గారు

వాడరన్ డయాబిటీస్ సెంటర్

16/1147 సండేమార్కెట్ ప్రక్కన, గాంధినగర్, నెల్లూరు - 524 001.

ప్రారంభించిన సందర్భముగా వారికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు.

కె. మల్లికార్జునరెడ్డి, M.B.B.S., D.C.H.,
సాయి సరోజిని చిన్నపిల్లల ఆసుపత్రి
పాగతోట, నెల్లూరు

కె. శంకర్‌రెడ్డి, M.Com.,
National Insurance, Nellore.
సాయి వైష్ణవి
సాయి వరుణ్

1 కుట్టి B.Ed. ఎంట్రన్స్-2002

డిసెంబరు నెల 2, 4, 8, 10 తేదీలలో అన్ని గ్రూపులకు క్రొత్త బ్యాంచీలు ప్రారంభం.
సోషల్ స్టడీస్ గ్రూపులకు మామూలు ఫీజుతో ఇంటెన్సివ్ కోచింగ్ కలదు.
ఇంగ్లీషు & ఐయిర్లీ బోధకులు గురుమిత్ర శ్రీ లతీఫ్‌కుట్టీ
(15 సం. బోధనా అనుభవం)
గమనిక : సోషల్ స్టడీస్‌పై శ్రీ లతీఫ్ కుట్టిగారు వ్రాస్తున్న విశేష వ్యాసాలను ప్రతి బుధవారం వార్త దినపత్రిక పుస్తి పేజీలో చూడండి.
హాస్టలు వసతి మరియు పోస్టల్ కోచింగ్ కలదు.
డైరెక్టర్

B.Ed., ఎంట్రన్స్ శిక్షణలో రాష్ట్రంలో నెం.1 విద్యాసంస్థ

కుట్టి కాలేజ్ / వి.ఆర్.సి. సెంటర్, నెల్లూరు
ఫోన్స్ : 333097, 332096, 333107



ముందు జాగ్రత్తకై తప్పక పాటించండి డాక్టర్లు చెప్పే పాలసీలు
వినకుంటే
మీ కుటుంబ సభ్యుల కోసం చేసుకోండి పెద్ద L.I.C. పాలసీలు.

ఎయిడ్స్‌కి ముందు

ప్రపంచ ఎయిడ్స్ దిన సందర్భంగా 1-12-2001,
డా॥ జె.పి. రెడ్డి పెల్లకూరు, ఎం.బి.బి.యస్., ఎఫ్.ఎస్.ఐ., న్యూఢిల్లీ, ఫెలో ఇంటర్‌నేషనల్, కౌన్సిల్ ఆఫ్ సెక్స్ ఎడ్యుకేషన్ అమెరికా, చర్మ, సెక్స్ సుఖవ్యాధుల రీసర్చి డిస్పెన్సరీ, రైలుకట్టవీధి, పాగతోట, నెల్లూరు.

అన్నీ రకాల నల్లమచ్చలకు, 'మంగుకు' అన్ని రకాల తెల్ల మచ్చలకు 'బొల్లికి' రీసెర్చి వైద్యం కలదు.
సెక్సు సమస్యలకు సంప్రదించ సంకోచించవలదు.
ఫోన్ : 329559 (0861)



నెల్లూరు జిల్లా, వరిగొండ రైతుబిడ్డ, వి.ఆర్. హైస్కూలు, వి.ఆర్. కాలేజి పూర్వ విద్యార్థి **చింతంరెడ్డి చంద్రమోహనరెడ్డి గారికి** ఒక కాంట్రాక్టరుగా, పారిశ్రామిక వేత్తగా, బెంగుళూరు జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడిగా ఆయన చేసిన సమాజ సేవకు గుర్తింపుగా **ఇందిరా ప్రియదర్శిని అవార్డును** శ్రీమతి ఇందిరాగాంధీ 84వ జన్మదినోత్సవ సందర్భంగా 2001 సంవత్సరం నవంబరు 19వ తేది ఢిల్లీలో గౌరవనీయులు **జి.వి.జి. కృష్ణమూర్తి** (మాజీ చీఫ్ ఎలక్షన్ కమీషనర్), **భీష్మనారాయణసింగ్** (మాజీ గవర్నర్), **హరభజన్‌సింగ్** (జనరల్ సెక్రటరీ, కాంగ్రెస్ పార్టీ) గారలు బహుకరిస్తున్న దృశ్యం.